E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 26-06-2025 (వారం) గురువారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com



తెలంగాణ లాసెట్ ఫలితాలు విడుదల » 2లో

# 'సర్పంచ్' ఎన్నికలపై

## తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు





**ఆలోగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి**

**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

**'రిజర్వేషన్లు' తేల్చేందుకు 30 రోజుల గడువు**

**ఆ తర్వాత ఎన్నికల ప్రక్రియ పూర్తికి 60 రోజుల సమయం**

ఈ కబురు, హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలకు సెప్టెంబర్ 30లోగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు బుధవారం తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు కాపీ అందిన 30 రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని సర్కారుకు స్పష్టం చేసింది. అప్పటి నుంచి 60 రోజుల్లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపింది. గత పంచాయతీల కాల పరిమితి ముగిసి 14 నెలలు దాటిందంటూ, అయితే ఇప్పుడు 'ఆలస్యం'పై మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని హైకోర్టు పేర్కొంది. పంచాయతీ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ నల్లగొండ జిల్లా మల్లేపల్లి సర్పంచ్ పార్వతి, కుర్మపల్లి సర్పంచ్ శ్రీనివాస్, జనగాం జిల్లా కాంచనపల్లి సర్పంచ్ విజయ, నిర్మల్ జిల్లా తల్వెడ సర్పంచ్ అనిల్‌కుమార్, కరీంనగర్ జిల్లా చంగర్ల సర్పంచ్ వేణుగోపాల్, నిజాయతీగూడెం సర్పంచ్ మురళీధర్ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ చేపట్టి ఆయా పక్షాల వాదనల అనంతరం గతంలో తీర్పు రిజర్వు చేసిన జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు. 'గ్రామ పంచాయతీల పదవీకాలం 2024 జనవరి 31తో ముగిసింది. రాజ్యాంగం ప్రకారం పదవీకాలం ముగిసేలోపే ఎన్నికలపై ఎస్ఈసీ నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలు నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలి. ఆ మేరకు పిటిషనర్ల వాదన ఆమోదయోగ్యం. పంచాయతీల పదవీకాలం ముగిసి 14 నెలల కంటే ఎక్కువ సమయమే గడిచింది. అయితే ఆలస్యం సమర్థనీయమా.. లేదా.. అనే అంశాల్లోకి ప్రస్తుతం వెళ్లదలుచుకోవడంలేదు. వార్డు సభ్యులు, సర్పంచుల సీట్ల రిజర్వేషన్లు సహా ఎన్నికల ప్రకియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం సముచితమని కోర్టు భావిస్తోంది. అయితే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఐదు దశల ప్రక్రియను పూర్తి చేసేందుకు కనీసం 20 రోజులు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దీన్ని పరిగణనలోకి తీసుకుని సెప్టెంబర్ 30లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశిస్తున్నాం..' అని న్యాయమూర్తి తెలిపారు.

తరువాయి 2లో

## సీబీఎస్ఈ 'పది' పరీక్షలు.. ఇక ఏడాదికి రెండుసార్లు

ఈ కబురు: పదో తరగతి పరీక్షలు ఏడాదికి రెండుసార్లు చేపట్టనున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెల్లడించింది. ఫిబ్రవరిలో నిర్వహించే తొలి విడత పరీక్షలను తప్పనిసరి చేయగా.

తరువాయి 2లో



## అదనపు కలెక్టర్లు వారంలో రెండు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించాలి: సీఎం రేవంత్ ఆదేశం

ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.




తరువాయి 2లో

# ప్రధాని మోదీ 'ది ఎమర్జెన్సీ డైరీస్'.. అత్యయిక స్థితి నాటి అనుభవాలతో..!

**దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో ప్రధాని మోదీ ప్రయాణాన్ని వివరించే ఓ పుస్తకం రానుంది. ఈ విషయాన్ని ప్రధాని నేడు వెల్లడించారు.**

ఈ కబురు,ఢిల్లీ: దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి నేటితో 50 ఏళ్లు పూర్తవుతోంది. ఈసందర్భంగా ఆ నాటి రోజులను గుర్తుచేసుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ .. గత కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నాటి దురాగతాలను భారతీయులెవరూ ఎన్నటికీ మర్చిపోలేరని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఎమర్జెన్సీ రోజుల్లో తన ప్రయాణాన్ని వివరించే ఓ పుస్తకం రానున్నట్లు ప్రధాని ప్రకటించారు. 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ఈ పుస్తకాన్ని తీసుకొస్తున్నారు. ''ఎమర్జెన్సీ విధించిన సమయంలో నేను ఆర్ఎస్ఎస్‌లో యువ ప్రచారక్‌గా పనిచేస్తున్నా. అత్యయిక స్థితికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం.. నాకు ఎన్నో పాఠాలు నేర్పించింది. అనుభవాలను మిగిల్చింది. మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఈ ఉద్యమం పునరుద్ఘాటించింది. అదే సమయంలో ఎంతోమంది రాజకీయ ప్రముఖుల నుంచి నేర్చుకునే అవకాశం కల్పించింది. ఆ అనుభవాల్లో కొన్నింటిని సమీకరించి 'బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్' పుస్తక రూపంలో తీసుకొస్తోంది. 'ది ఎమర్జెన్సీ డైరీస్ '.. అత్యయిక స్థితి నాటి రోజుల్లో నా ప్రయాణాన్ని వివరిస్తుంది. ఎన్నో జ్ఞాపకాలను గుర్తుచేస్తుంది'' అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ పుస్తకానికి మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ ముందుమాట రాశారు. దీన్ని బుధవారం సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా విడుదల చేయనున్నారు.



తరువాయి 2లో

## చెత్త రికార్డ్ సొంతం చేసుకున్న శుభ్‌మన్ గిల్!

» 6లో



## హార్దిక్ పాండ్యతో డేటింగ్.. ఎట్టకేలకు స్పందించిన నటి

» 5లో



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

» 4లో






# అంతరిక్షంలో మనవాడు!



**నాలుగు దశాబ్దాల అనంతరం రోదసి నుంచి భారతీయ స్వరం మోగింది. మన వైమానిక దళం గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాతోపాటు అమెరికా, పోలెండ్, హంగేరీలకు చెందిన మరో ముగ్గురు వ్యోమగాములు స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో బుధవారం మధ్యాహ్నం సరిగ్గా 12.01 నిమిషానికి 28 గంటల అంతరిక్షయాత్ర ప్రారంభించారు. వీరు అంతరిక్షంలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు చేరుకుని 14 రోజులపాటు దాదాపు 60 పరిశోధనలు చేస్తారు. 'మేం భూకక్ష్యలో తిరుగుతున్నాం.**

తరువాయి 2లో

ఈ కబురు:భారత మానవ అంతరిక్ష కార్యక్రమం మొదలైంద'ంటూ శుభాంశు శుక్లా పంపిన సందేశం ఈ మొత్తం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న శాస్త్రవేత్తల్లో భావోద్వేగం కలిగించింది. ఎప్పుడో 1984లో రాకేష్ శర్మ అంతరిక్ష యాత్ర చేశాక భారత్ నుంచి మరొకరు వెళ్లటం ఇదే ప్రథమం. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. గంటకు 28,000 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోయే ఐఎస్ఎస్... ప్రతి 90 నిమిషాలకూ భూకక్ష్యలో ఒక రౌండ్ పూర్తిచేస్తుంది. ఆ కారణంగా మన శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు రోజూ 16 సూర్యోదయాలనూ, 16 సూర్యాస్తమయాలనూ వీక్షిస్తారు.



## బనకచర్లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

» 2లో



## కాంగ్రెస్ హామీలు అమలు చేయాలని పోస్టుకార్డు ఉద్యమం: ఎమ్మెల్సీ కవిత

» 2లో

# రేపటి నుంచి ఆషాఢ మాసం బోనాలు

**గోల్కొండ అమ్మవారికి మొదటి బోనం**

**వచ్చే నెల 21 వరకు జాతర ఉత్సవాలు**

**సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం**

**చార్మినార్: ఆషాఢ మాసం బోనాల జాతర**



ఈ కబురు:ఉత్సవాలు గురువారం గోల్కొండ శ్రీ జగదాంబ అమ్మవారికి సమర్పించే మొదటి బోనంతో ప్రారంభమవుతున్నాయి. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కి భక్తులు బోనాలు సమర్పించనున్నారు. జూలై 20న పాతబ స్తీతో పాటు నగరంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు జరగనున్నాయి. జూలై 21న పాతబస్తీలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి సామూ హిక ఘటాల ఊరేగింపు, తదనంతరం మారు బోనంతో ఈసారి ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాలకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను ఇప్పటికే మం జూరు చేసింది. పాతబస్తీలో నిర్వహించే బోనాల జాతరకు మరో రూ.10 కోట్ల నిధులను అదనంగా కేటాయించాలని భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ప్రతినిధులు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు.

తరువాయి 3లో




## గతంలో 169 రోజులు.. ఇపుడు కేవలం 9 రోజులే : భట్టి విక్రమార్క

ఈ కబురు : రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.

» 2లో

మొదటి పేజీ తరువాయి

## సీబీఎస్ఈ 'పది' పరీక్షలు.. ఇక ఏడాదికి రెండుసార్లు



ఈ కబురు: పదో తరగతి పరీక్షలు ఏడాదికి రెండుసార్లు చేపట్టనున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెల్లడించింది. ఫిబ్రవరిలో నిర్వహించే తొలి విడత పరీక్షలను తప్పనిసరి చేయగా.. మే నెలలో నిర్వహించే రెండో విడత పరీక్షలను ఆప్షనల్‌గా పెట్టింది. 2026 నుంచి ఇది అమల్లోకి రానుందని తెలిపింది. వీటికి సంబంధించి కొత్త నిబంధనలకు సీబీఎస్ఈ తాజాగా ఆమోదం తెలిపింది.విద్యార్థులపై బోర్డు పరీక్షల ఒత్తిడి తగ్గించేందుకు వీలుగా నూతన జాతీయ విద్యా విధానం పలు సిఫార్సు చేసింది. ఇందులో భాగంగానే ఫిబ్రవరి, మే నెలల్లో రెండు విడతల్లో పది పరీక్షలు నిర్వహించనున్నామని సీబీఎస్ఈ పరీక్షల విభాగాధిపతి సన్యం భరద్వాజ్ పేర్కొన్నారు. తొలి విడత పరీక్షా ఫలితాలు ఏప్రిల్‌లో, రెండో విడత జూన్‌లో వెల్లడిస్తామన్నారు. వీటివల్ల విద్యార్థులు మార్కులు మెరుగుపరచుకునే వీలు ఉంటుందన్నారు. అయితే, అంతర్గత మదింపు మాత్రం ఏడాదికి ఒకసారి ఉంటుందని చెప్పారు. ఇదిలాఉంటే, పదో తరగతి పరీక్షలు రెండు దశల్లో నిర్వహణకు సంబంధించి నిబంధనల ముసాయిదాను సీబీఎస్ఈ గతంలోనే వెలువరించింది. ఈ రెండు పరీక్షలూ పూర్తిస్థాయి సిలబస్‌తోనే నిర్వహిస్తామని అందులో స్పష్టం చేసింది. ఈ విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి స్పందనలు స్వీకరించిన బోర్డు వాటి అమలుకు సిద్ధమైంది.

మొదటి పేజీ తరువాయి

## ప్రధాని మోదీ 'ది ఎమర్జెన్సీ డైరీస్'..
### అత్యయిక స్థితి నాటి అనుభవాలతో..!

**దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో ప్రధాని మోదీ ప్రయాణాన్ని వివరించే ఓ పుస్తకం రానుంది. ఈ విషయాన్ని ప్రధాని నేడు వెల్లడించారు.**



ఈ కబురు,ఢిల్లీ: దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి నేటితో 50 ఏళ్లు పూర్తవుతోంది. ఈసందర్భంగా ఆ నాటి రోజులను గుర్తుచేసుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ .. గత కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నాటి దురాగతాలను భారతీయులెవరూ ఎన్నటికీ మర్చిపోలేరని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఎమర్జెన్సీ రోజుల్లో తన ప్రయాణాన్ని వివరించే ఓ పుస్తకం రానున్నట్లు ప్రధాని ప్రకటించారు. 'ది ఎమర్జెన్సీ డైరీస్' పేరుతో ఈ పుస్తకాన్ని తీసుకొస్తున్నారు.''ఎమర్జెన్సీ విధించిన సమయంలో నేను ఆర్ఎస్ఎస్‌లో యువ ప్రచారక్‌గా పనిచేస్తున్నా. అత్యయిక స్థితికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం.. నాకు ఎన్నో పాఠాలు నేర్పించింది. అనుభవాలను మిగిల్చింది. మన ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఈ ఉద్యమం పునరుద్ఘాటించింది. అదే సమయంలో ఎంతోమంది రాజకీయ ప్రముఖుల నుంచి నేర్చుకునే అవకాశం కల్పించింది. ఆ అనుభవాల్లో కొన్నింటిని సమీకరించి 'బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్' పుస్తక రూపంలో తీసుకొస్తోంది. 'ది ఎమర్జెన్సీ డైరీస్ '.. అత్యయిక స్థితి నాటి రోజుల్లో నా ప్రయాణాన్ని వివరిస్తుంది. ఎన్నో జ్ఞాపకాలను గుర్తుచేస్తుంది'' అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ పుస్తకానికి మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ ముందుమాట రాశారు. దీన్ని బుధవారం సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా విడుదల చేయనున్నారు.


ప్రజాస్వామ్యాన్ని నిర్బంధించి..

ఈసందర్భంగా ఎమర్జెన్సీకి కారణమైన నాటి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రధాని విమర్శలు గుప్పించారు. ''దేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిన ఎమర్జెన్సీ విధించి నేటికి 50 ఏళ్లు పూర్తయ్యాయి. దీన్ని 'సంవిధాన్ హత్య దివస్'గా నేడు ప్రజలు గుర్తుంచుకోనున్నారు. యాభై ఏళ్ల క్రితం ఇదే రోజున భారత రాజ్యాంగ విలువలను పక్కన బెట్టి, ప్రాథమిక హక్కులను అణచివేసి, పత్రికా స్వేచ్ఛను కాలరాసి.. ఎంతోమంది రాజకీయ నేతలు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, సామాన్య పౌరులను జైలుకు పంపించారు. ఆ సమయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని నిర్బంధానికి గురిచేసింది. రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘించి వారు ప్రవర్తించిన తీరును భారతీయులెవరూ ఎన్నటికీ మర్చిపోలేరు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రతి ఒక్కరికీ మేం సెల్యూట్ చేస్తున్నాం. రాజ్యాంగ విధానాలను మరింత బలోపేతం చేసి వికసిత్ భారత్‌ను నిర్మించేందుకు కృతనిశ్చయంతో ఉన్నాం. దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేస్తూ కొత్త శిఖరాలను అధిరోహిస్తాం'' అని మోదీ రాసుకొచ్చారు.

మొదటి పేజీ తరువాయి

## 'సర్పంచ్' ఎన్నికలపై
### తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు





పంచాయతీ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని కోరుతూ నల్లగొండ జిల్లా మల్లేపల్లి సర్పంచ్ పార్వతి, కుర్మపల్లి సర్పంచ్ శ్రీనివాస్, జనగాం జిల్లా కాంచనపల్లి సర్పంచ్ విజయ, నిర్మల్ జిల్లా తల్వేడ సర్పంచ్ అనిల్‌కుమార్, కరీంనగర్ జిల్లా చంగర్ల సర్పంచ్ వేణుగోపాల్, నిజాయతీ గూడెం సర్పంచ్ మురళీధర్ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ చేపట్టి ఆయా పక్షాల వాదనల అనంతరం గతంలో తీర్పు రిజర్వు చేసిన జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు.

'ఆలస్యం' జోలికి వెళ్లాలనుకోవడం లేదు..

'గ్రామ పంచాయతీల పదవీకాలం 2024 జనవరి 31తో ముగిసింది. రాజ్యాంగం ప్రకారం పదవీకాలం ముగిసేలోపే ఎన్నికలపై ఎస్ఈసీ నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలు నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలి. ఆ మేరకు పిటిషనర్ల వాదన ఆమోదయోగ్యం. పంచాయతీల పదవీకాలం ముగిసి 14 నెలల కంటే ఎక్కువ సమయమే గడిచింది. అయితే ఆలస్యం సమర్థనీయమా.. లేదా.. అనే అంశాల్లోకి ప్రస్తుతం వెళ్లదలుచుకోవడంలేదు. వార్డు సభ్యులు, సర్పంచుల సీట్ల రిజర్వేషన్లు సహా ఎన్నికల ప్రకియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం సముచితమని కోర్టు భావిస్తోంది. అయితే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఐదు దశల ప్రక్రియను పూర్తి చేసేందుకు కనీసం 20 రోజులు అవసరమని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దీన్ని పరిగణనలోకి తీసుకుని సెప్టెంబర్ 30లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశిస్తున్నాం..' అని న్యాయమూర్తి తెలిపారు. ఇరు పక్షాల వాదనలు ఇలా..

అంతకుముందు ప్రభుత్వం తరఫున ఏఏజీ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ.. 'ఎన్నికల ప్రక్రియలో 5 దశలు ఉండగా, 3 దశలు ఇప్పటికే పూర్తయ్యాయి. మరో రెండు దశలను 20 రోజుల్లో పూర్తి చేస్తాం. పంచాయతీలకు ఎన్నికల నిర్వహణ విషయంలో ఎస్ఈసీకి సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అయితే బీసీ కులాల వారీగా రాజకీయ వెనుకబాటుతనాన్ని గుర్తించే ప్రక్రియకు కొంత సమయం పట్టింది. ఇప్పుడు డేటా సిద్ధంగా ఉంది..' అని చెప్పారు. ఎస్ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ.. 'బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రిజర్వేషన్లు తేలకుండా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సొంతంగా ఎన్నికల నిర్వహణపై మేం నిర్ణయం తీసుకోలేం. ఎన్నికల ప్రక్రియకు సర్కార్ అంగీకరించిన నాటి నుంచి మాకు రెండు నెలల సమయం అవసరం..' అని నివేదించారు. పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. 'ఐదేళ్ల వ్యవధి ముగిసేలోపు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగ విరుద్ధం. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి ఎన్నికలు నిర్వహిస్తామని గత అక్టోబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు హామీ ఇచ్చింది. ఆ హామీని నిలబెట్టుకోలేదు. ఎస్ఈసీ మౌన ప్రేక్షకుడిలా వ్యవహరిస్తోంది..' అని విమర్శించారు.

మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ లాసెట్
### ఫలితాలు విడుదల

ఈ కబురు, హైదరాబాద్: తెలంగాణలో లా సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్రఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి బుధవారం మధ్యాహ్నం రిజల్ట్స్‌ను విడుదల చేశారు.ఎల్ఎల్‌బీ(ఐదు, మూడేళ్ల కోర్సు)తోపాటు ఎల్ఎల్ఎం కోర్సులో ప్రవేశాల కోసం లాసెట్, పీజీఎల్‌సెట్ ఫలితాలు నిర్వహిస్తారని తెలిసిందే. జూన్ 6న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లాసెట్, పీజీ ఎల్‌సెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ ఏడాది లాసెట్‌కు మొత్తంగా 57,715 మంది దరఖాస్తు చేసుకోగా.. 45,609 మంది హాజరయ్యారు. మూడేళ్ల ఎల్ఎల్‌బీకి 32,118 మంది, ఐదేళ్ల ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎంకు 13,491 మంది చొప్పున అభ్యర్థులు ఈ పరీక్ష రాశారు. ఇటీవల కీ విడుదల చేసిన అధికారులు తాజాగా ఫలితాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. బాలకిష్టరెడ్డి ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ.. లా సెట్ , పీజీ లా సెట్ ఫలితాలు విడుదల చేశాం. ఈసారి లా సెట్, పీజీ లా సెట్ లో 66.46 శాతం మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. గత ఏడాదితో పోలిస్తే తగ్గిన లా సెట్, పీజీ లా సెట్ పాస్ పర్సంటేజ్ తగ్గింది. కానీ, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంఖ్య పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 31 లా కాలేజీల్లో 9,388 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ సారి కొత్తగా శాతవాహన, పాలమూరు యూనివర్సిటీ లో కొత్తగా లా తరగతులు ప్రారంభిస్తున్నాం అని తెలిపారాయన.

### గతంలో 169 రోజులు.. ఇపుడు కేవలం 9 రోజులే : భట్టి విక్రమార్క



ఈ కబురు : రైతు సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. కేవలం 9 రోజుల్లోనే రూ.8,744.13 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా, మేము రైతుల పట్ల మా నిబద్ధతను మరోసారి నిరూపించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఒకే సీజన్ నిధుల కోసం 169 రోజులు పట్టిన సందర్భం ఉన్నా, ఇప్పుడు కేవలం 9 రోజుల్లోనే పూర్తి చేయడం చరిత్రలో నిలిచిపోయే ఘనత అని, అది కేవలం కాంగ్రెస్ వల్లె సాధ్యం అవుతుందని అన్నారు.ఇది మాటల ప్రభుత్వం కాదని, బాధ్యత కలిగి ఉన్న ప్రజాప్రభుత్వం అని, రైతుకు అండగా నిలిచే ఇందిరమ్మ ప్రభుత్వం అని వెల్లడించారు. ఈ మేరకు భట్టి విక్రమార్క తన X ఖాతా వేదికగా ఓ పోస్ట్ చేశారు. అందులో గత ప్రభుత్వంలో నిధుల విడుదలకు ఎంతకాలం పట్టింది, ప్రస్తుతం ఎంత కాలం పట్టింది అనే వివరాలు ఉన్నాయి.

### మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదు: శ్రీధర్‌బాబు ఆవేదన

ఈ కబురు, ఢిల్లీ: హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్రమంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ట్రంప్ ఒత్తిడి.. రక్షణ వ్యయం పెంపునకు 'నాటో' దేశాల అంగీకారం!

ఈ కబురు: 'నాటో' సభ్యదేశాలు తమ వంతు రక్షణ వ్యయాన్ని పెంచాల్సిందేనంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే నెదర్లాండ్స్ వేదికగా నాటో సభ్యదేశాల ప్రతినిధులు సమావేశమయ్యారు. రక్షణ వ్యయం కోసం 2035 నాటికి ఏటా తమ జీడీపీలో 5 శాతాన్ని కేటాయించేందుకు అంగీకరించారు. కూటమిలోని ఏదైనా దేశంపై దాడి జరిగితే ఒకరికొకరు సాయం చేసుకోనే విషయంలో తమ నిబద్ధతను 'హేగ్ డిక్లరేషన్'లో పునరుద్ఘాటించారు. రష్యా నుంచి ముప్పును ప్రస్తావిస్తూ.. రక్షణ వ్యయం పెంపు అనేది కూటమి సమష్టి రక్షణలో భారీ పురోగతికి దోహదపడుతుందని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే అన్నారు. రక్షణ వ్యయం పెంపు నిర్ణయాన్ని అమెరికా, ఐరోపా, పాశ్చాత్య సమాజానికి పెద్ద విజయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో పొరుగు దేశాలపై రష్యా దురాక్రమణను నిరోధించవచ్చని చెప్పారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ కోరుకుంటున్నట్లు తెలిపారు. అణుఒప్పందంపై ఇరాన్, అమెరికా ప్రతినిధులు వచ్చే వారం చర్చలు జరపనున్నట్లు ప్రకటించారు. అంతకుముందు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ట్రంప్ భేటీ అయ్యారు. మరోవైపు.. కీవ్‌కు తమ మద్దతు కొనసాగుతుందని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ స్పష్టం చేశారు. ఐరోపా వస్తువులపై భారీ సుంకాలు విధిస్తామనే అమెరికా బెదిరింపులను ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ తప్పుపట్టారు.



మొదటి పేజీ తరువాయి

# అంతరిక్షంలో మనవాడు!



అవనిపై ఎలావున్నా అంతరిక్షంలో దేశాల మధ్య ఇంతవరకూ కొనసాగుతున్న సహకారానికీ, సమన్వయానికీ ఐఎస్ఎస్ ఒక ప్రతీక. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా, రష్యా సంస్థ రోస్‌కాస్మోస్, జపాన్ సంస్థ జాక్సా, కెనడా అంతరిక్ష సంస్థ సీఎస్ఏలు ఉమ్మడిగా ఐఎస్ఎస్ నిర్మాణానికి ముందుకు కదిలాయి. అంతరిక్షంలో ప్రపంచ దేశాలన్నీ పరస్పరం సహకరించుకోవాలని, దాన్ని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించాలని, అక్కడి పరిశోధనల ఫలితాలు సమస్త మాన వాళికి అందించాలన్న లక్ష్యాలతో ఐఎస్ఎస్‌కు అంకురార్పణ జరిగింది. రెండున్నర దశాబ్దాల క్రితం గనుక ఇదంతా కుదిరింది. వర్తమానంలో ఇది సాధ్యమయ్యేదా? ప్రఖ్యాత సైన్స్ ఫిక్షన్ రచయిత ఆర్థర్ సి. క్లార్క్ చాన్నాళ్ల క్రితం 'ఈ విశాల విశ్వంలో రెండే రెండు సంభావ్యతలుంటాయి... అవి-మానవాళి ఒంటరైనా కావాలి లేదా కాకపోవాలి' అన్నారు. సకల అంతరిక్ష యాత్రల సారాంశం దాన్ని ఛేదించటమే. ఈ క్రమంలో ఐఎస్ఎస్ ఒక సాధనం.



ప్రయోగశాలగా, భిన్న సాంకేతికతల నిగ్గుతేల్చేదిగా భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులో సేవలందిస్తున్న ఐఎస్ఎస్ ఇప్పటికి భిన్న శాస్త్రాల్లో 4,000 ప్రయోగాలకు వేదికైంది. జీవశాస్త్రం మొదలుకొని ఔషధాల వరకూ... భూ విజ్ఞాన శాస్త్రాలు మొదలుకొని భౌతిక శాస్త్రం వరకూ... పర్యావరణ పర్యవేక్షణ నుంచి అంతరిక్ష అన్వేషణ వరకూ ఎన్నెన్నో అంశాల్లో ఐఎస్ఎస్ వ్యోమగాములకు తోడ్పాటునందిస్తోంది. గురుత్వాకర్షణ శక్తి బలంగావుండే భూ వాతావరణంలో కొన్ని కొన్ని పరిశోధ నలు అసాధ్యమవుతాయి. అత్యంత సూక్ష్మ గురుత్వాకర్షణ కలిగి భారరహిత స్థితిలో ఉండే ఐఎస్ఎస్‌లో సంక్లిష్టమైన పరిశోధనలూ, ప్రయోగాలూ చేయటం, వాటినుంచి ఫలితాలు రాబట్టడం ఎంతో సులభం. ఇవి మనిషి జీవితాన్ని సుఖవంతం చేయగల అనేక సృజనాత్మక సాంకేతికతల ఆవిష్కరణకు తోడ్పడ్డాయి.

కమ్యూనికేషన్ల రంగంలో, వనరుల యాజమాన్య నిర్వహణలో, తాగు నీరు స్వచ్ఛతకు వినియోగించే సాంకేతికతల రూపకల్పనలో, అంతరిక్ష యాత్రకు పనికొచ్చే అధు నాతన సాంకేతికతల అభివృద్ధిలో ఈ పరిశోధనలు ఉపయోగపడ్డాయి. అంతేకాదు... మానవాళి భవిష్యత్తు అంతరిక్ష అన్వేషణలకు ఐఎస్ఎస్ వేదికవుతున్నది.

ఐఎస్ఎస్ భూమ్మీద రూపొందించి ప్రయోగించింది కాదు. అది కొన్ని రోజుల్లోనో, నెలల్లోనో పూర్తయినది కూడా కాదు. అందుకు దాదాపు పదమూడేళ్లు పట్టింది. అందులోని విడిభాగాల్లో ఎవరేమి తయారుచేయాలో, ఎప్పుడు పట్టుకెళ్లాలో సమగ్ర ప్రణాళికలు రూపొందించుకోగా, 1998 నవంబర్‌లో మొదలుపెట్టి 2011 వరకూ పునర్వినియోగ అంతరిక్ష నౌకలద్వారా, రష్యన్ రాకెట్ల ద్వారా 30 దఫాలు వందకుపైగా ఐఎస్ఎస్ విడిభాగాలు, సౌరశక్తి ప్యానెళ్లు, కేబుళ్లు వగైరాలు చేర్చారు.

వ్యోమగాములు స్పేస్‌వాక్ చేస్తూ ఈ కేంద్రానికి రూపకల్పన చేశారు. నిద్రపోవటానికీ, తిండికీ, వ్యాయామాలకూ, పరిశోధనలకూ ఇక్కడి నుంచి ప్రయోగించిన మాడ్యూళ్లు తోడ్పడ్డాయి. మొదట్లో ఇది గరిష్ఠంగా 2020 వరకూ పనిచేయొచ్చని అంచనా వేయగా ఇప్పటికీ నిక్షేపంలా ఉంది. తాజా అంచనా ప్రకారం 2030తో దీని జీవితకాలం పూర్తవుతుందని, ఆ తర్వాత కక్ష్య తప్పించి నేలపై పడేవిధంగా చర్యలు తీసుకోవచ్చని భావిస్తున్నారు. కానీ ట్రంప్ ఏలుబడి మొదల య్యాక 2030 కన్నా ముందే దాన్ని దించేయాలని ఎలాన్ మస్క్ వాదించటం మొదలుపెట్టారు. ప్రస్తుతం మస్క్ స్థానమేమిటన్న దాన్నిబట్టి ఐఎస్ఎస్ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. మామూలుగా దూరప్రాంతాలకు వెళ్లినప్పుడే ఇంటిల్లిపాదీ ఎంతో భావోద్వేగానికి లోనవు తారు. అంతరిక్ష యాత్రంటే చెప్పేదేముంది? అందులో సాహసమూ, సమస్యలూ కలగలిసి ఉంటాయి. ఎన్నో త్యాగాలకు సిద్ధపడాలి. శిక్షణ కోసం అయినవాళ్లకు దూరంగా ఉండాలి. కష్టతరమైన వ్యాయామాలు తప్పనిసరి. శుభాంశు వీటన్నిటినీ తట్టుకుని నిలబడ్డాడు. వాయుసేన నుంచి అంతరిక్షయాత్ర వైపు అడుగులేశాడు. ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్టు ఇప్పుడు 140 కోట్లమంది భారతీయుల ఆకాంక్షలనూ, నమ్మకాలనూ మోసుకెళ్లాడు. యువతకు స్ఫూర్తిగా నిలిచాడు. శుభాంశు యాత్ర దిగ్విజయం కావాలని, మరో ముగ్గురితో కలిసి ఆయన సాగించే ప్రయోగాలూ, పరిశోధనలూ మానవాళి శ్రేయస్సుకు తోడ్పడాలని దేశ పౌరులంతా ఆకాంక్షిస్తున్నారు.

## కాంగ్రెస్ హామీలు అమలు చేయాలని పోస్టుకార్డు ఉద్యమం: ఎమ్మెల్సీ కవిత




ఈ కబురు,హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇస్తామన్న రూ.2500 హామీ ఏమైందని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ అబిడ్స్ జీపీవో వద్ద పోస్టు కార్డుల ఉద్యమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ''రూ .2వేలు ఉన్న వృద్ధాప్య పింఛను రూ.4 వేలు చేస్తామన్నారు. వికలాంగులకు రూ. 6 వేలు పింఛను, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావొస్తోంది. అయినా, హామీలు నెరవేర్చడం లేదు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పత్రంపై సోనియాగాంధీ సంతకంతో ఇంటింటికీ లేఖలు పంచారు. నిజమేనని నమ్మి ప్రజలు ఓట్లేస్తే ఇప్పుడు సోనియా గాంధీ పట్టించుకోవడంలేదు. హామీలు అమలు చేసేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆదేశించాలని కోరుతూ సోనియాగాంధీకి పోస్టు కార్డులు రాయాలని నిర్ణయించుకున్నాం'' అని కవిత తెలిపారు.

## బనకచర్లపై తెలంగాణ
### ప్రభుత్వం కీలక నిర్ణయం



ఈ కబురు, హైదరాబాద్: బనకచర్లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లీగల్ చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఇవాళ ఇరిగేషన్ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. లీగల్ ఫైట్ చేయడానికి రోడ్‌మ్యాప్‌ను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ నెల 30న ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ పునరుద్ధరణకు ఎన్‌డీఎస్ఏ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తోంది. సత్వరమే నాగార్జున సాగర్‌లో పూడికతీతకు ఆదేశాలు ఇచ్చాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులను పునరుద్ధరణ పనులను ప్రారంభిస్తాం'' అని ఉత్తమ్‌కుమార్ తెలిపారు.

# భారతదేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన ఎమర్జెన్సీ : గంగల రాధాకృష్ణ యాదవ్



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రాధాకృష్ణ యాదవ్



సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం

### గ్రీన్ ఫీల్డ్ గ్లోబల్ స్కూల్ లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఈకబురు, శేరిలింగంపల్లి : భారతదేశ చరిత్రలో 1975లో విధించిన ఎమర్జెన్సీ చీకటి అధ్యాయమని, దేశ భవిష్యత్తును ఈ నిర్ణయం అంధకారంలోకి నెట్టిందని మాదాపూర్ డివిజన్ బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ గంగల రాధాకృష్ణ యాదవ్ అన్నారు. ఎమర్జెన్సీ డే సందర్భంగా మాదాపూర్ లోని గ్రీన్ ఫీల్డ్ గ్లోబల్ స్కూల్ లో విద్యార్థులకు ఎమర్జెన్సీ డే వ్యాస రచన పోటీలను బుధవారం నిర్వహించారు. స్కూల్ లోని 8నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించి,,గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మాదాపూర్ బీజేపీ నాయకులు శివ యాదవ్, ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ దేశ ప్రజల గొంతునొక్కె విధంగా, రాజ్యాంగాన్ని అవమానిస్తూ, హక్కులను కాలరాస్తూ తన నియంతృత్వ పూరిత అధికార ధోరణితో జూన్25, 1975 న ఎమర్జెన్సీ పేరుతో ఒక చీకటి అధ్యాయానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని ఇందిరా గాంధీ శ్రీకారం చుట్టిందన్నారు. ఆ సమయంలో ఎంతో మంది ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా నిరసనలు, ఉద్యమాలు చేపట్టారని.. వారందరిని అక్రమ అరెస్టులు చేసి, మరికొందరి ప్రాణాలను బలి తీసుకున్నారన్నారు. భారత పౌరులుగా రాజ్యాంగ అవమానాన్ని నిరసిస్తూ, "సంవిధాన్ హత్యా దివస్"గా గుర్తు పెట్టుకోవాలని, భవిష్యత్ తరాలకు కాంగ్రెస్ పాలకుల అసమర్థత తెలియచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పవన్ గరికపాటి, శ్రీగిరి సత్యనారాయణ, బాలు నాయక్, నరేష్ రెడ్డి,శీను నాయక్, రాము, నవీన్,లింగస్వామి, వంశీ రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, మద్యానికి బానిసలై... నలుగురు యువకుల బైక్ దొంగతనాలు..



స్వాధీనం చేసుకున్న వాహనాలతో పోలీసులు



నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న చోరీ బైక్ ల విడిభాగాలు

### పార్టులుగా విడదీసి స్క్రాప్ షాప్ లో అమ్మకం

ఈకబురు, శేరిలింగంపల్లి : డ్రగ్స్ , మద్యానికి బానిసయ్యారు నలుగురు యువకులు.. వాటి కొనుగోలు కోసం దొంగతనాలు చేయడం ప్రారంభించారు.. వీరిలో ఇద్దరు బైక్ మెకానిక్ లు కావడంతో బైకులను దొంగలిస్తూ, వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. బైకు దొంగతనాలకు పాల్పడుతున్న ఈ ముఠాను మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుండి రూ. 30 లక్షల విలువైన 13 బైకులతో పాటు 406 సెంట్రింగ్ బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ జోన్ ఏడీసీపీ ఉదయ్ కుమార్‌రెడ్డి, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్‌కుమార్‌తో కలిసి మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు.

కొల్లూరు డబుల్ బెడ్ రూంలో నివాసం ఉంటే శ్రీకాంత్ (24), మియాపూర్ గోకుల్ ఫ్లాట్స్‌లో ఉండే వెంకటేశ్వర్లు(23), వేణు(20), అఖిల్‌రెడ్డి(23)లు స్నేహితులు. వీరిలో శ్రీకాంత్ , వెంకటేశ్వర్లు బైక్ మెకానిక్‌లుగా పనిచేస్తున్నారు. వేణు లేబర్ పనిచేస్తుండగా, అఖిల్ రెడ్డి ఓ ప్రముఖ యూనివర్సిటీలో బిటెక్ మధ్యలోనే ఆపేసి ఖాళీగా ఉంటున్నాడు. నలుగురు మద్యానికి బానిసయ్యారు. దీనికితోడు వెంకటేశ్వర్లుకి గంజాయి తాగే అలవాటు ఉంది. పనిచేస్తుండగా వచ్చే డబ్బులు జల్సాలు చేసేందుకు సరిపోకపోవడంతో దొంగతనాలు చేయాలని డిసైడ్ అయ్యారు. ఇళ్ల ముందు, పార్కింగ్ ప్రదేశాల్లో పార్కింగ్ చేసిన బైకుల హ్యాండిల్ లను విరగొట్టి బైకులను దొంగిలించసాగారు. దొంగలించిన బైకులను ఆంధ్రప్రదేశ్‌కు తరలించి అక్కడ 15వేల నుండి 20వేల రూపాయలకు ఒక్కోటి చొప్పున అమ్మేవారు. కొన్ని బైకులను పార్టు పార్టులుగా విడదీసి కేజీ 30 రూపాయల చొప్పున స్క్రాప్ దుకాణంలో అమ్మి, వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవారు.

పట్టించిన మియాపూర్ దొంగతనం..

ఈ నెల 10వ తేదిన మియాపూర్ ఆర్టీసీకాలనీకి చెందిన ఓ వ్యక్తి తన రాయల్ ఎన్‌ఫైల్డ్ బైక్‌ను రాత్రి 10 గంటలకు తన ఇంటి ముందు పార్కింగ్ చేశాడు. అర్ధ రాత్రి దాటిన తర్వాత ఇంటి బయటకు వచ్చిన యజమానికి.. ఇంటి ముందు పార్కింగ్ చేసిన తన బైక్ కనిపించలేదు. దీంతో మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. బైక్ దొంగతనానికి పాల్పడ్డ శ్రీకాంత్ , వెంకటేశ్వర్లు, వేణు, అఖిల్‌రెడ్డిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుండి 30 లక్షల విలువైన 13 బైకులు, 406 సెంట్రింగ్ బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. కాగా వీరిలో ఇద్దరు పాతనేరస్థులుగా ఉన్నారు. బైక్ మెకానిక్‌లుగా పనిచేస్తున్న శ్రీకాంత్ పై హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో బైకు దొంగతనాల కేసులు ఉన్నాయి. కేపిహెచ్‌బీ పోలీస్ స్టేషన్ లిమిట్స్‌లో బైక్ దొంగతనం కేసులో అరెస్ట్ అయ్యాడు. మరో నిందితుడు వెంకటేశ్వర్లు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసులో అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్లివచ్చాడు.

# రేపటి నుంచి ఆషాఢ మాసం బోనాలు





ఈ కబురు:ఉత్సవాలు గురువారం గోల్కొండ శ్రీ జగదాంబ అమ్మవారికి సమర్పించే మొదటి బోనంతో ప్రారం భమవుతున్నాయి. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కి భక్తులు బోనాలు సమర్పించనున్నారు. జూలై 20న పాతబ స్తీతో పాటు నగరంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు జరగనున్నాయి. జూలై 21న పాతబస్తీలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి సామూ హిక ఘటాల ఊరేగింపు, తదనంతరం మారు బోనంతో ఈసారి ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాలకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను ఇప్పటికే మం జూరు చేసింది. పాతబస్తీలో నిర్వహించే బోనాల జాతరకు మరో రూ.10 కోట్ల నిధులను అదనంగా కేటాయించాలని భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ప్రతినిధులు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు. ఉత్సవాల్లో భాగంగా సప్త మాతృకల- సప్త బంగారు బోనం పూజా కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించడానికి భాగ్యనగర్ శ్రీ మహ కాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాల యాల ఊరేగింపు కమిటీ సిద్ధమైంది. కాగా.. ఈసారి బంగారు బోనం ఏడు గుళ్లకు కాకుండా.. కేవలం మూడు దేవాలయాలకు మాత్రమే పరిమి తమవుతోంది. గోల్కొండ జగదాంబ అమ్మవా రితో పాటు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారు, బల్కంపేట ఎల్లమ్మ తల్లికి నిషా క్రాం తి బంగారు బోనాన్ని సమర్పించనుంది. ఇక విజ యవాడ శ్రీ కనకదుర్గమ్మ తల్లికి జోగిని శ్యామల బంగారు బోనాన్ని ఎత్తనుండగా... మరో జోగిని అవికా పెద్దమ్మ తల్లి, చార్మినార్, లాల్ దర్వాజా అమ్మవార్లకు బంగారు బోనాలు ఉమ్మడి దేవాల యాల ఊరేగింపు కమిటీ నిర్వహకుల ద్వారా సమర్పించనున్నారు.

బంగారు బోనం షెడ్యూల్ ఇలా..

జూన్ 26న గోల్కొండ అమ్మవారికి సమర్పించే మొదటి బంగారు బోనంతో ఈసారి ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సప్తమాతృకల సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగం గా గోల్కొండ ఆ మ్మవారికి మొదటి బోనం సమర్పించనున్నారు.భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ తరపున శ్రీ జగదాంబికా అమ్మవా రికి పట్టు వస్త్రాలతో పాటు బంగారు పాత్రలో మొదటి బోనాన్ని సమర్పించనున్నారు.29న విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారికి 2వ బంగారు బోనం..జూలై 2న బల్కంపేట అమ్మవారికి మూడో బంగారు బోసం జూలై 4 న, జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి నాలుగో బోనం

జూలై 10న సికింద్రాబాద్ ఉజ్జయిని మహం కాళి అమ్మవారికి 5వ, బంగారు బోనం..15న చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి ఆరో బంగారు బోనం జూలై 17న లాల్ దర్వాజా సింహ వాహిని అమ్మవారికి చివరి 7వ బంగారు బోనం సమర్పించనున్నారు.

# అదనపు కలెక్టర్లు వారంలో రెండు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించాలి

ఈ కబురు,హైదరాబాద్: తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు.

కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# మద్యం తాగించి మహిళ పై లైంగిక దాడి

### న్యూడ్ ఫోటోలు తీసి బ్లాక్ మెయిల్ చేసే ప్రయత్నం
### రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేసిన మహిళ
### నిందితుడి అరెస్ట్



ఈకబురు, శేరిలింగంపల్లి : మద్యం సేవించేందుకు వైన్ షాపుకు వెళ్లిన ఓ మహిళను మాయమాటలు చెప్పి తన గదికి తీసుకువెళ్లిన నిందితుడు మద్యం మత్తులో.. అపస్మారక స్థితిలో ఉన్న మహిళపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం మహిళ న్యూడ్ ఫోటోలు తీసి బ్లాక్ మెయిల్ చేసేందుకు ప్రయత్నించాడు. నిందితుడి నుంచి తప్పించుకున్న మహిళ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడని అరెస్టు చేశారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి...

ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రకాష్ (32) నగరానికి వచ్చి గచ్చిబౌలిలోని ఓ హోటల్ లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. ప్రకాష్ సోమవారం సాయంత్రం గచ్చిబౌలిలోని ఓ వైన్ షాపులో ఉన్న సిట్టింగ్ రూమ్ లో మద్యం సేవిస్తున్నాడు. అదే సమయంలో ఈవెంట్లలో డాన్సర్ గా పని చేస్తున్న బాధిత మహిళ (23) అదే వైన్ షాపుకు మద్యం సేవించేందుకు వచ్చింది. ప్రకాష్ కు కొద్ది దూరంలో మద్యం సేవిస్తుండగా బాధిత మహిళతో మాటలు కలిపిన ప్రకాష్.. మహిళలు మద్యం షాపులో మద్యం సేవించడం మంచిది కాదని, పక్కనే తన గది ఉందని నమ్మించాడు. ప్రకాష్ మాటలు నమ్మిన మహిళ అతనితోపాటు గదికి వెళ్ళింది. ఇద్దరూ కలిసి గదిలో మద్యం సేవించారు. మహిళను లైంగిక దాడి చేయాలని పథకం వేసిన ప్రకాష్ తన పథకంలో భాగంగా మహిళతో ఎక్కువగా మద్యం తాగించాడు. దీంతో మహిళ మద్యం మత్తులో ఉండగా ప్రకాష్ సదరు మహిళపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దీంతోపాటు అపస్మారక స్థితిలో ఉన్న మహిళ న్యూడ్ ఫోటోలు తీశాడు. మత్తు వదిలి మెలకువ వచ్చిన మహిళకు న్యూడ్ ఫోటోలు చూపించి బ్లాక్ మెయిల్ చేసేందుకు ప్రయత్నించాడు. తన స్నేహితుడికి ఫోన్ చేసి ప్రకాష్ నుంచి తప్పించుకున్న బాధిత మహిళ రాయదుర్గం పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడు ప్రకాష్‌ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. మహిళను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# గచ్చిబౌలి ఐఎస్ బీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆత్మహత్య



నిఖిల్ మదన్ (ఫైల్)

ఈకబురు, శేరిలింగంపల్లి : గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఐఎస్ బిలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆత్మహత్య చేసుకున్నాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో తీవ్ర డిప్రెషన్ లో ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ 17వ అంతస్తు నుంచి కిందకు దూకి తనువు చాలించాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.. సౌత్ వెస్ట్ న్యూఢిల్లీకి చెందిన నిఖిల్ మదన్ (37) గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్ బీ)లో గత ఐదేళ్లుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నాడు. నిఖిల్ కు 9 నెలల క్రితం వివాహం జరగగా, భార్య ప్రేరణతో కలిసి ఐఎస్ బి క్యాంపస్ లో గల ప్రొఫెసర్ క్వాటర్స్ లో నివాసం ఉంటున్నాడు. మంగళవారం రాత్రి 10 గంటల సమయంలో ఇంట్లో భార్య టీవీ చూస్తుండగా నిఖిల్ 17 వ అంతస్తు బాల్కనీ నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. 17 వ అంతస్తు నుంచి కింద పడడంతో తీవ్ర గాయాలైన నిఖిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. పెద్ద ఎత్తున చప్పుడు రావడంతో కిందకు వెళ్లి చూసిన ప్రేరణకు నిఖిల్ రక్తపు మడుగులో కనిపించాడు. గత కొంత కాలంగా నిఖిల్ తీవ్ర డిప్రెషన్ లో ఉండడంతో డాక్టర్ వద్ద చికిత్స తీసుకుంటున్నాడని, తన వల్ల ఏ చిన్న పొరపాటు జరిగినా తీవ్రంగా ఆలోచిస్తాడని పోలీసు విచారణలో తేలింది. మానసిక సమస్యల కారణంగానే ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు నిఖిల్ మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించిన గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు అత్యంత అరుదైన గుండె సమస్య



రోబోటిక్ శస్త్రచికిత్స అనంతరం రోగితో కిమ్స్ ఆసుపత్రి డాక్టర్లు

### రెండు గంటలు గుండె ఆపి.. రోబోటిక్ శస్త్రచికిత్స..

### అత్యంత సంక్లిష్టమైన 5 గంటల శస్త్రచికిత్స చేసిన కొండాపూర్ కిమ్స్ వైద్యులు

ఈకబురు, శేరిలింగంపల్లి : మానవ శరీరానికి గుండె సమస్యలు అత్యంత క్లిష్టమైనవి. గుండెకు బయటివైపు నుంచి శస్త్రచికిత్స చేయడం సర్వసాధారణం. కానీ గుండె లోపల శస్త్రచికిత్స చేయాల్సి వస్తే అది ఎంతో సంక్లిష్టం. అత్యంత సంక్లిష్టమైన 5 గంటల గుండె శస్త్రచికిత్సను కొండాపూర్ కిమ్స్ వైద్యులు విజయవంతంగా చేశారు. మరోసారి మెడికల్ హబ్ హైదరాబాద్ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. 29 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అత్యంత అరుదైన గుండె సమస్యతో బాధపడుతుండగా.. అతడికి కొండాపూర్ కిమ్స్ వైద్యులు విజయవంతంగా చేసిన శస్త్రచికిత్స వివరాలను చీఫ్ కన్సల్టెంట్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ నిసర్గ బుధవారం వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టుకతోనే కొంతమందికి గుండెలో లోపాలు వస్తాయని, బాధిత యువకుడికి వచ్చిన సమస్య బయటపడలేదని అన్నారు. పెద్దగా సమస్యలేమీ లేని అతడు బ్యాడ్మింటన్ సైతం ఆడేవాడన్నారు. కాగా కొంత కాలంగా ఇంతకుముందు ఆడినంతసేపు బ్యాడ్మింటన్ ఆడలేకపోవడం, విపరీతంగా నీరసం రావడంతో వైద్యుల వద్దకు వెళ్లాడని, పెద్ద పెద్ద ఆస్పత్రులకు వెళ్లినా, అతడి సమస్య బాగా సంక్లిష్టమైనది కావడంతో ఎక్కడా శస్త్రచికిత్సకు ముందుకు రాలేదన్నారు. అతడికి సుపీరియర్ వెనా కావా రకం ఏఎస్‌డీ (యాట్రియల్ సెప్టల్ డిఫెక్ట్) అనే గుండె రంధ్రం ఉందని, ఈ ఎస్‌వీసీ రకం అనేది ఏఎస్‌డీ ఉన్నవారిలో కేవలం 4 నుంచి 10శాతం మందికే ఉంటుందన్నారు. కానీ సదరు యువకుడికి డబుల్ ఎస్‌వీసీ ఉందన్నారు. ఇలాంటిది సాధారణ ప్రజల్లో కేవలం 0.5 శాతం మందికే వస్తుందని, దీనికితోడు గుండె పైభాగంలోని రెండు గదుల మధ్య రంధ్రం ఉండడంతో శస్త్రచికిత్స చేయడం చాలా సంక్లిష్టంగా మారిందన్నారు. తమ ఆసుపత్రికి వచ్చిన బాధితుడికి చీఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రవికుమార్ ఆలూరి నేతృత్వంలో పూర్తి స్థాయిలో పరీక్షలు చేసి, వ్యాధిని నిర్ధారించామన్నారు. అనంతరం రోబో సాయంతో శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించామని, ఇందుకోసం రెండు గంటల పాటు గుండెను ఆపి.. రోబోటిక్ పద్ధతిలో గుండె రంధ్రాన్ని మూసేసేందుకు శస్త్రచికిత్స చేశామన్నారు. మొత్తం శస్త్రచికిత్సకు ఐదు గంటలకు పైగా సమయం పట్టిందని, ఎద భాగంలో కేవలం చిన్న రంధ్రం మాత్రమే చేసి, దాని ద్వారానే రంధ్రాన్ని పూడ్చేశామన్నారు. రోబోటిక్ శస్త్రచికిత్స కారణంగా ఆ యువకుడు చాలా త్వరగా కోలుకున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్స చేసిన బృందంలో చీఫ్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ నిసర్గ, కార్డియాక్ సర్జన్ డాక్టర్ వినీత్, కార్డియాక్ ఎనస్థీషియాలజిస్టులు డాక్టర్ దివ్య, డాక్టర్ గోరింత, సీనియర్ సర్జికల్ అసిస్టెంట్ మనో, సీనియర్ క్లినికల్ పెర్‌ఫ్యూజినిస్టులు దయాకర్ స్వామి, జగన్‌మోహన్ తదితరులు ఉన్నారని తెలిపారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. చమురు ధరల పతనం, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ ఇన్వెస్టర్ల ఆందోళనలను తగ్గించడంతో మీడియా, టెక్ షేర్లలో లాభాలతో భారత ఈక్విటీ మార్కెట్లు వరుసగా రెండో సెషన్లో లాభాలను ఆర్జించాయి.బీఎస్ఈ సెన్సెక్స్ ఇండెక్స్ 700.4 పాయింట్లు లేదా 0.85 శాతం పెరిగి 82,755.51 వద్ద ముగియగా, నిఫ్టీ 50 కూడా 200.40 పాయింట్లు లేదా 0.8 శాతం పెరిగి 25,244.75 వద్ద ముగిసింది. విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.44 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగాయి.

నిఫ్టీ మీడియా, ఐటీ, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ సూచీలు వరుసగా 1.99 శాతం, 1.64 శాతం, 1.43 శాతం చొప్పున లాభపడ్డాయి. టైటాన్ కంపెనీ, ఎంఅండ్ఎం, ఇన్ఫోసిస్, పవర్ గ్రిడ్, టీసీఎస్, భారతీ ఎయిర్టెల్ 3.6 శాతం వరకు లాభపడ్డాయి. బీఈఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ టాప్ లూజర్స్‌గా నిలిచాయి, మార్కెట్ అస్థిరతను అంచనా వేయడానికి ఉపయోగించే భయ సూచిక ఇండియా వీఐఎక్స్ దాదాపు 5 శాతం పడిపోయి 12.96 పాయింట్లకు పడిపోయింది.

# భారత వృద్ధి మెరుగే.. అంచనాలు పెంచిన ఎస్అండ్పీ

ఎస్అండ్పీ గ్లోబల్ రేటింగ్స్ 2025-26 సంవత్సరంలో భారత జీడీపీ వృద్ధి అంచనాలను పెంచుతూ నిర్ణయాన్ని ప్రకటించింది. 6.5 శాతం వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేసింది. ముడి చమురు ధరలు కనిష్ట స్థాయిలో ఉండడం, పరపతి విధాన సరళీకరణ (వడ్డీ రేట్ల తగ్గింపు), ఆదాయపన్ను తగ్గింపు, సాధారణ వర్షపాతం అంచనాలను సానుకూలతలుగా పేర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు రూపాయి, ద్రవ్యోల్బణంపై పెద్ద ప్రభావం చూపించకపోవచ్చని అంచనా వేసింది.భారత జీడీపీ 6.5 శాతం వృద్ధి సాధిస్తుందంటూ ఎస్అండ్పీ ఈ ఏడాది ఆరంభంలో అంచనా వేయగా, అంతర్జాతీయంగా వాణిజ్య, భౌగోళిక అస్థితరల నేపథ్యంలో ఆ తర్వాత 0.20 శాతాన్ని తగ్గిస్తూ, 6.3 శాతానికి సవరించింది. మళ్లీ పూర్వపు వృద్ధి అంచనాలనే ఇప్పుడు ప్రస్తావించింది. ఆసియా పసిఫిక్ ప్రాంతం ఆర్థిక పరిస్థితులపై ఎస్అండ్పీ ఒక నివేదికను విడుదల చేసింది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఘర్షణలతో చమురు ధరలు దీర్ఘకాలం పాటు పెరుగుతూ




పోతే అది ఆసియా పసిఫిక్ ఆర్థిక వృద్ధిపై ప్రభావం చూపిస్తుందని పేర్కొంది.

గతేడాది కంటే చమురు ధరలు తక్కువగా ఉండడం భారత్‌కు అనుకూలిస్తుందని ఎస్అండ్పీ గ్లోబల్ రేటింగ్స్ ఆర్థికవేత్త విశృత్ రాణా తెలిపారు. ఏడాది క్రితం బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 85 డాలర్లుగా ఉండడం గమనార్హం. "కరెంట్ ఖాతా నుంచి చేయాల్సిన చెల్లింపులు తగ్గుతాయి. దేశీయంగా ఇంధన ధరల ఒత్తిళ్లూ ఉండవు. ఇంధన ధరలు మోసర్తుగా పెరిగినా కానీ, ద్రవ్యోల్బణంపై ఆహార ధరలే ఎక్కువగా ప్రభావం చూపిస్తాయి. కనుక మొత్తం మీద రూపాయి లేదా ద్రవ్యోల్బణంపై పెద్ద ప్రభావం ఉండదన్నది మా అంచనా"అని రాణా వివరించారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం నేపథ్యంలో ముడి చమురు బ్యారెల్‌కు 69 డాలర్లకు పడిపోవడం తెలిసిందే.

**స్థానిక డిమాండ్ బలం..**

అంతర్జాతీయంగా ఇంధన సరఫరా మెరుగ్గా ఉన్న పరిస్థితుల్లో చమురు ధరలు పెరగకపోవచ్చని ఎస్అండ్పీ పేర్కొంది. స్థానికడిమాండ్ బలంగా ఉన్నందున భారత్ తదితర దేశాల్లో ఆర్థిక వృద్ధి నిదానించడాన్ని పరిమితం చేస్తుందని తెలిపింది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ వృద్ధి 6.7 శాతానికి పెరగొచ్చని అంచనా వ్యక్తం చేసింది.2024-25లో దేశ జీడీపీ 6.5 శాతం వృద్ధిని నమోదు చేయడం గమనార్హం. 2025-26 సంవత్సరానికి 6.5 శాతం వృద్ధి అన్న ఎస్అండ్పీ అంచనాలు..ఆర్బీఐ అంచనాలకు అనుగుణంగానే ఉన్నాయి. 2025లో ద్రవ్యోల్బణం 4 శాతంగా ఉండొచ్చని ఈ నివేదిక తెలిపింది. గతేడాది ఇది 4.6 శాతంగా ఉంది. రూపాయి ఈ ఏడాది చివరికి 87.5 స్థాయికి చేరుతుందని పేర్కొంది.




## ఐపీఎల్ ఎఫెక్ట్.. నెట్‌ఫ్లిక్స్‌కు చేరువైన జియోహాట్‌స్టార్

**ముంబయి:** రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియోహాట్‌స్టార్ కీలక మైలురాయిని చేరుకుంది. జియో సినిమా, డిస్నీ హాట్‌స్టార్ విలీనం అనంతరం ఏర్పడిన ఈ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అనతికాలంలోనే 300 మిలియన్‌ల (30 కోట్ల మంది) సబ్‌స్క్రైబర్లను సొంతం చేసుకుంది. అంతేకాదు గ్లోబల్ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌కు (301.63 మిలియన్ సబ్‌స్క్రైబర్లు) కాస్త దూరంలో నిలిచింది. జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రైబర్లు ఈ స్థాయిలో పెరగడానికి టాటా ఐపీఎల్ దోహదపడిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి కేవలం 50 మిలియన్ సబ్‌స్క్రైబర్లు కలిగిన ఓటీటీ.. ఐపీఎల్ కారణంగా భారీగా కొత్త వినియోగదారులను చేర్చుకుంది. ఈ ఏడాది నిర్వహించిన ఐపీఎల్ సైతం వీక్షణల పరంగా అనేక కొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ క్రికెట్ టోర్నీని టీవీల్లో 53.7 కోట్ల మంది వీక్షించగా.. డిజిటల్‌లో 65.2 కోట్ల మంది చూడడం విశేషం. ముఖ్యంగా జూన్ 3న ఆర్సీబీ పంజాబ్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను డిజిటల్‌లో రికార్డ్ స్థాయిలో 23.7 కోట్లమంది తిలకించారు. టీవీలో 18.9 కోట్ల మంది చూశారు. గతేడాదితో పోల్చితే ఈసారి తెలుగులో ఐపీఎల్ ప్రేక్షకుల సంఖ్య 87 శాతం పెరిగారు. కన్నడ 65 శాతం, తమిళం 52 శాతం మంది ప్రేక్షకులు పెరిగినట్లు జియోహాట్‌స్టార్ ఓ ప్రకటనలో పేర్కొంది.

# హైదరాబాద్‌లో భారీగా తగ్గిన బంగారం ధర.. మీ నగరంలో ఎంతంటే..?



**తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖలో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..**

**పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరలు ఎలా ఉన్నాయో చూడండి..**

**బంగారం గురించి..**

బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్ , బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంది. నగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు. బంగారంతో చేయించుకునే ఆభరణాలన్నీ 22 క్యారెట్లు/916 స్వచ్ఛతతో ఉంటాయి. ఈ ధర కోసం మేలిమి బంగారం ధరను 91.6 శాతంతో గుణిస్తే సరిపోతుంది.

బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయి. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. తగ్గినా అంతే. మన దేశం బంగారం కోసం దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడినందున డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతుంది.

కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు, సుంకాలు ముందుగా కలపకుండా లోహాల ధరలను ప్రకటిస్తుంటాయి. దీనివల్ల ధర తక్కువగా కనపడుతుంది. ఆభరణం నచ్చి, బిల్లు వేయమన్నప్పుడు, పన్నులు/సుంకాలు కలిపితే.. ఏ ప్రాంతంలో అయినా బంగారానికి ఒకటే ధర అవుతుంది. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీల్లో మాత్రం ప్రతి దుకాణానికీ తేడా ఉంటుంది.కొంతమంది వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తాం.. అప్పుడు 3 శాతం జీఎస్టీ కట్టాల్సిన అవసరం ఉండదని చెబుతుంటారు. అయితే బిల్లు లేకుండా కొంటే కొన్ని చిక్కులు ఎదుర్కోవాలి. బంగారం నాణ్యత సరిగా లేకుంటే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. ఆభరణం మరమ్మతులకూ బాధ్యత వహించరు. కాబట్టి బంగారం కొనేటప్పుడు బిల్లు ముఖ్యం.





# వచ్చేవారం మైక్రోసాఫ్ట్‌లో భారీ లేఆఫ్‌ల ప్రకటన..! !

టెక్ దిగ్గజం వచ్చే వారం భారీ లేఆఫ్‌కు సిద్ధమవుతోంది. సంస్థ వ్యయనియంత్రణ చర్యల్లో భాగంగా దీనిని చేపట్టనుంది. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ వచ్చే వారం భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనంలో పేర్కొంది. ఈసారి ఎక్స్‌బాక్స్ విభాగంలోని ఉద్యోగులను ఆ సంస్థ లక్ష్యంగా చేసుకొన్నట్లు పేర్కొంది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు సంస్థను పునర్ వ్యవస్థీకరించడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టనున్నట్లు ఆ కథనంలో వెల్లడించారు. గత 18 నెలల్లో ఆ సంస్థ ప్రకటించిన నాలుగో అతి పెద్ద లేఆఫ్ కానుందని పేర్కొంది. ముఖ్యంగా 69 బిలియన్ డాలర్లు వెచ్చించి యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను కొనుగోలు చేశాక.. లాభదాయకతపై దృష్టిసారించాలని ఒత్తిళ్లు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. రానున్న లేఆఫ్‌లో ఎక్స్‌బాక్స్ గ్రూప్‌లోని చాలా బృందాలు ప్రభావితం కానున్నట్లు బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. గత కొంతకాలంగా మైక్రోసాఫ్ట్ చేపట్టిన లేఆఫ్‌ల వల్ల సంస్థ గ్లోబల్ ఆపరేషన్స్‌లో చాలామంది ఉద్యోగాలపై ప్రభావం పడింది. జూన్ 30తో మైక్రోసాఫ్ట్ ఆర్థిక సంవత్సరం పూర్తి కానుండటంతో.. వచ్చేవారం మొదట్లోనే ఆ సంస్థ తన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనుంది. కాకపోతే.. గేమింగ్‌తోపాటు మిగిలిన విభాగాలకు కూడా దీనిని వర్తింపజేసే అవకాశాలున్నాయి. మేలో 6,000 మంది ఉద్యోగులను సాగనంపింది. దీనిలో అత్యధికంగా ఇంజినీరింగ్, ప్రొడక్ట్ టీమ్‌లే ఉన్నాయి.

ఇక ఎక్స్‌బాక్స్ డివిజన్ మైక్రోసాఫ్ట్ గేమింగ్ కన్సోల్స్, గేమ్ డెవలప్‌మెంట్ స్టూడియోలు, గేమ్‌పాస్ వంటి డిజిటల్ సర్వీసులను నిర్వహిస్తోంది. ఇప్పటికే ఈ విభాగంలో పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించింది. చాలా సబ్సిడిరీలను మూసివేసింది. ఇక యాక్టివిజన్ బ్లిజార్డ్ కొనుగోలు తర్వాత వ్యయ నియంత్రణల వ్యూహాన్ని పునః సమీక్షిస్తోంది.

ఇక కృత్రిమ మేధ, క్లౌడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌పై మైక్రోసాఫ్ట్ దృష్టిపెట్టడం కూడా ఉద్యోగుల తగ్గింపునకు కారణంగా నిలిచింది. చిన్న, మధ్యశ్రేణి సంస్థలకు సాఫ్ట్‌వేర్ సేల్స్‌ను ఇటీవలే సంస్థ ఔట్ సోర్సింగ్‌కు ఇచ్చి.. తమ ఇన్ హౌస్ ఉద్యోగులను తప్పించింది. సంస్థ కార్యకలాపాల వ్యయాలను తగ్గించుకోవడంపై దృష్టిపెట్టిందనడానికి ఇదే అతిపెద్ద నిదర్శనం. జూన్ 2024 నాటికి మైక్రోసాఫ్ట్‌కు ప్రపంచవ్యాప్తంగా 2.28 లక్షల మంది ఉన్నారు. వీరిలో 45 వేల మంది మార్కెటింగ్, సేల్స్ విభాగాల్లో పని చేస్తున్నారు.

## నా జీవితంలో తీసుకున్న అతిపెద్ద రిస్క్ అదే: ముకేశ్ అంబానీ



**దిల్లీ:** రిలయన్స్.. పరిచయం అక్కర్లేని పేరిది. పెట్రోల్ పంపులు, రిటైల్ స్టోర్లు, టెలికాం, మీడియా, ఓటీటీ.. ఇలా ఈ సంస్థ అడుగుపెట్టని రంగం లేదు. చేయని వ్యాపారం లేదు. అలాంటి దిగ్గజ కంపెనీకి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ముకేశ్ అంబానీ.. తన జీవితంలో తీసుకున్న అతిపెద్ద రిస్క్ గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 2016లో రిలయన్స్ జియోతో టెలికాం రంగంలోకి తిరిగి అడుగుపెట్టడాన్ని తన జీవితంలోనే 'అతిపెద్ద రిస్క్'గా అభివర్ణించారు. ఆర్థికంగా విఫలమవుతుందని విశ్లేషకులు భావించినప్పటికీ భారతదేశాన్ని డిజిటల్‌గా మార్చడంలో జియో పోషించిన పాత్రను తాను మరిచిపోలేనంటూ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ కంపెనీ మెకిన్సీ అండ్ కోకు ఇంటర్వ్యూలో వెల్లడించారు.

ఉచిత వాయిస్ కాల్స్, అతి తక్కువ ధరలో డేటా అందించడం ద్వారా 2016లో భారత టెలికాం మార్కెట్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది రిలయన్స్ జియో. దీంతో పోటీ సంస్థలు సైతం ధరలు తగ్గించాల్సి వచ్చింది. మొబైల్ ఇంటర్నెట్ అందరికీ అందుబాటులోకి వచ్చింది. అయితే, తాను జియో 4జీ సేవలను ప్రారంభించాలని అనుకున్నప్పుడు చాలా మంది అనలిస్టులు అధునాతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి భారత్ సిద్ధంగా లేదని నాడు చెప్పారని అంబానీ గుర్తు చేశారు. "ఆ సందర్భంలో మా బోర్డు సభ్యులతో ఒక్కటే చెప్పా. మనం ఎక్కువ రాబడి ఆర్జించకపోవచ్చు. అదేమంత పెద్ద సమస్య కాదు. ఇది మన సొంత డబ్బు. ఒక సంస్థగా రిలయన్స్ భారత దేశానికి అందించిన అత్యుత్తమ సేవ అవుతుంది. డిజిటల్ భారతంగా మార్చబోతున్నామని చెప్పా" అంటూ నాటి రోజులను అంబానీ గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం 47 కోట్ల మంది యూజర్లతో దేశంలోనే అతిపెద్ద టెలికాం ఆపరేటర్‌గా ఉంది.

"ఈ భూమ్మీదకు వచ్చేటప్పుడు ఏమీ లేకుండా వస్తాం. వెళ్లేటప్పుడు ఏమీ తీసుకెళ్లం. మీరు వదిలిపెట్టేది ఒక సంస్థ మాత్రమే!' అని నా తండ్రి ధీరూభాయ్ అంబానీ ఓ సందర్భంలో నాతో చెప్పారు. 'రిలయన్స్ ఒక నిరంతర ప్రక్రియ. ఈ సంస్థ శాశ్వతంగా ఉండాలి. నీవు, నేను ఉన్నా లేకున్నా రిలయన్స్ కొనసాగాలి' అని నాతో చెప్పేవారు" అని ముకేశ్ అంబానీ అన్నారు. 2027లో రిలయన్స్ గోల్డెన్ జూబ్లీ జరుపుకోబోతోందని, వందేళ్లు పూర్తయినా కూడా రిలయన్స్ భారతదేశానికి, మానవాళికి సేవ చేయాలని తాను కోరుకుంటున్నట్లు అంబానీ తెలిపారు. 1960, 70ల్లో రిలయన్స్.. 2000, 2020ల్లో రిలయన్స్‌ను చూస్తే ఈ విషయం అర్థమవుతుందన్నారు. సంస్థ ఎప్పటికప్పుడు రూపాంతరం చెందుతోందన్నారు. టెక్నాలజీ అవకాశాలను అందిపుచ్చుకున్నప్పుడు మరిన్ని కొత్త అవకాశాలు వస్తాయని, వాటిని విడిచిపెట్టాలనుకోవడం లేదని ముకేశ్ అంబానీ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రిస్క్ మేనేజ్‌మెంట్ గురించి ముకేశ్ అంబానీ మాట్లాడారు. "ఏదైనా ప్రారంభించేటప్పుడు అత్యంత ప్రతికూల సందర్భం ఏం ఎదురుకావొచ్చో ముందే ఆలోచించాలి. ఆ స్థితిని ఎదుర్కోగలడానికి ముందే సిద్ధం అవ్వాలి. నేను నమ్మే రిస్క్ మేనేజ్‌మెంట్ సూత్రాల్లో ఇది ఒకటి. 30, 40 ఏళ్ల క్రితం నా ఉద్యోగులతో కళ్లలో కళ్లు పెట్టి మాట్లాడాలని నిర్ణయించుకున్నా. రిలయన్స్‌లో మా లీడర్లకు కళ్లలో చూసి మాట్లాడటం ముఖ్యమని చెప్తాం. ఎందుకంటే అది మీ నిబద్ధతను తెలియజేస్తుంది" అని ముకేశ్ అంబానీ అన్నారు. ఏ రిస్క్ తీసుకోవడానికైనా సిద్ధం కావడమే రిలయన్స్ సంస్థాగత సంస్కృతి అని ముకేశ్ అంబానీ పేర్కొన్నారు.

# సెంచరీ కొట్టిన కుబేర




ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రల్లో నటించిన మల్టీస్టారర్ మూవీ కుబేర . శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ చిత్రం జనాలకు విపరీతంగా నచ్చేసింది. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ తాజాగా కుంభస్థలాన్ని కొట్టేసింది. నాలుగు రోజుల్లోనే వంద కోట్లు కొల్లగొట్టింది. ఈ విషయాన్ని కుబేర చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. రష్మిక మందన్నా కథానాయికగా నటించిన ఈ మూవీకి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించాడు.

**కుబేర కథ**

దీపక్ (నాగార్జున) నిజాయితీ గల సీబీఐ అధికారి. కేంద్రమంత్రి అవినీతి బయటపెట్టడంతో అన్యాయంగా ఆయన్ను జైలుపాలు చేస్తారు. ఆయనకు సహాయం చేయడానికి దేశంలోనే బడా వ్యాపారవేత్త నీరజ్ మిత్రా(జిమ్ సర్భ్) ముందుకు వస్తాడు. ఓ ఒప్పందం చేసుకొని దీపక్‌ని బయటకు తెస్తాడు. ఆ ఒప్పందం ప్రకారం దీపక్ రూ.లక్ష కోట్ల బ్లాక్ మనీని కేంద్ర మంత్రుల బినామీల అకౌంట్లకు బదిలీ చేయాలి. అందులో రూ.50 వేల కోట్లను బ్లాక్‌లో పంపించాలి. దానికోసం దీపక్.. నలుగురు భిక్షగాళ్లను తీసుకొచ్చి వాళ్ల పేరు మీద చెరో రూ.10 వేల కోట్ల చొప్పున అకౌంట్‌లో జత చేస్తాడు. ఆ తర్వాత నలుగురిలో ఒకరైన యాచకుడు దేవా (ధనుష్) తప్పించుకుని పారిపోతాడు. దేవా ఎందుకు తప్పించుకున్నాడు? దేవాను నీరజ్ గ్యాంగ్ పట్టుకుంటుందా? లక్ష కోట్లు చేతులు మారాయా? లేదా? అనేది తెలియాలంటే థియేటర్‌లో సినిమా చూడాల్సిందే!




# రజినీకాంత్ కూలీ.. ఫస్ట్ సింగిల్ వచ్చేసింది!

రజనీకాంత్ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం కూలీ. ఈ సినిమాను లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో నాగార్జున, ఉపేంద్ర, శృతిహాసన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లియో చిత్రం తర్వాత లోకేష్ కనగరాజ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మూవీని దాదాపు రూ. 350 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినమా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది.తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. చికిటు అంటూ సాగే ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ సంగీతమందించారు. ఈ పాటకు అరివు లిరిక్స్ అందించారు. ఈ సాంగ్‌ను రాజేందర్, అరివు, అనిరుధ్ రవిచందర్ ఆలపించారు.

**రజినీకి భారీ పారితోషికం..**

ఈ మూవీ బడ్జెట్‌తో పాటు తలైవా రజినీకాంత్ పారితోషికం సైతం భారీగానే ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా కోలీవుడ్‌లో వినిపిస్తోన్న టాక్ ప్రకారం ఆయనకు ఏకంగా రూ.150 కోట్ల రెమ్యునరేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. దీంతో రజినీకాంత్ కెరీర్‌లో కూలీ మూవీ అత్యధిక పారితోషికం చెల్లించిన చిత్రాల్లో ఒకటిగా నిలవనుంది. అంతేకాకుండా ఈ చిత్రానికి డైరెక్టర్ కనగరాజ్ సైతం రూ.50 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు ఓ నివేదికలో వెల్లడైంది. మిగిలిన రూ.150 కోట్లతో సినిమా బడ్జెట్, ఇతర నటీనటులకు ఖర్చు చేయనున్నారు. ఇది కాకుండా నిర్మాతలు పబ్లిసిటీ కోసం దాదాపు రూ. 25 కోట్లు పక్కన పెట్టారని సమాచారం.

# 'అనగనగా'పై మహేశ్‌బాబు ప్రశంసలు.. ఏమన్నారంటే..?



**సుమంత్, కాజల్ చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు సన్నీ సంజయ్ తెరకెక్కించిన చిత్రం 'అనగనగా' . దీనిపై తాజాగా హీరో మహేశ్‌బాబు ప్రశంసల వర్షం కురిపించారు.**

**హైదరాబాద్:** సుమంత్, కాజల్ చౌదరి ప్రధాన పాత్రల్లో దర్శకుడు సన్నీ సంజయ్ తెరకెక్కించిన చిత్రం 'అనగనగా' . ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ ఒరిజినల్ ఫిల్మ్‌గా ఇది విడుదలై విశేష ఆదరణ సొంతం చేసుకుంది. దీనిపై తాజాగా హీరో మహేశ్‌బాబు ప్రశంసల వర్షం కురిపించారు. చిత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు.

''అనగనగా'.. చక్కని, భావోద్వేగభరితమైన కథను అందంగా రూపొందించారు. ప్రతిఒక్కరూ తప్పకుండా చూడాల్సిన చిత్రమిది. ఈ సినిమా కోసం మీరు తప్పక సమయాన్ని కేటాయించాలి. సుమంత్‌తోపాటు టీమ్ అందరూ అద్భుతంగా వర్క్ చేశారు. అందరికీ నా అభినందనలు తెలియజేస్తున్నా'' అని మహేశ్‌బాబు పోస్ట్ పెట్టారు. దీనిపై సుమంత్ స్పందించారు. తమ చిత్రాన్ని ప్రశంసించిన మహేశ్‌బాబుకు ధన్యవాదాలు చెప్పారు. ఇది తమకెంతో ప్రత్యేకమన్నారు.

'అనగనగా' కథేంటంటే..: వ్యాస్ (సుమంత్) ఓ ఇంటర్నేషనల్ స్కూల్‌లో పర్సనాలిటీ డెవలప్‌మెంట్ టీచర్. బట్టీ చదువుల వల్ల పిల్లలు ఎగ్జామ్స్‌లో పాసైనా జీవితంలో ఫెయిల్ అవుతారని నమ్ముతాడు. ర్యాంకుల పేరుతో చిన్నారులపై ఒత్తిడి తీసుకురావద్దని తరచూ తోటి ఉపాధ్యాయులు, స్కూల్ యాజమాన్యంతో వాదిస్తూ ఉంటాడు. పాఠాలను కథల రూపంలో వివరిస్తూ చెబితేనే విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని అంటాడు. భార్య భాగ్య (కాజల్ చౌదరి) అదే స్కూల్‌కు ప్రిన్సిపల్ అయినా, మేనేజ్‌మెంట్ మాటకు కట్టుబడి భర్తపై తరచూ కోప్పడుతూ ఉంటుంది. కేవలం ర్యాంకులు, పేరు ప్రతిష్ఠల కోసం పాకులాడే ఆ స్కూల్ వ్యాస్ మాటలు పట్టించుకోకపోగా అతడిని ఉద్యోగం నుంచి తీసేస్తుంది. చదువులో వెనకబడిపోతున్న చిన్నారుల కోసం వ్యాస్ ఏం చేశాడు? స్కూల్ టాపర్లుగా ఎలా తీర్చిదిద్దాడు? ఆ తర్వాత వ్యాస్ జీవితం ఎలా మలుపు తిరిగింది? అన్నది చిత్ర కథ.

# 'ఫేమ్ ఉంది కదా అని..': పొలిటికల్ ఎంట్రీపై హీరో స్పందన



**రాజకీయాల్లోకి అడుగుపెట్టడంపై హీరో విజయ్ ఆంటోనీ స్పందించారు. రాజకీయాలపై తనకు పెద్దగా అవగాహన లేదన్నారు.**

'మార్గన్' ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పొలిటికల్ ఎంట్రీపై హీరో విజయ్ ఆంటోనీ స్పందించారు. రాజకీయాలపై తనకు పెద్దగా అవగాహన లేదన్నారు. కేవలం ఫేమ్ ఉంది కదా అని రాజకీయాల్లోకి రాలేమన్నారు. ''రాజకీయాల్లోకి అడుగుపెట్టాలనే ఉద్దేశం నాకు లేదు. నటీనటులు ఏదోఒక సమయంలో తప్పకుండా రాజకీయాల్లోకి అడుగుపెట్టాలనే రూల్ ఏమీ లేదు కదా. సేవ చేయాలనే ఉద్దేశంతో ఎవరైనా అడుగుపెట్టినా.. వారికి పూర్తిస్థాయిలో ప్రజల మద్దతు ఉండి తీరాలి. అలా ఉన్నప్పుడే అధికారంలోకి రాగలరు. నిజం చెప్పాలంటే, నాకు రాజకీయాలపై పెద్దగా అవగాహన లేదు. ఫేమ్ ఉందని రాజకీయాల్లోకి అడుగుపెట్టడానికి లేదు. ముందు ప్రజల సమస్యలను అర్థం చేసుకోగలగాలి'' అని విజయ్ ఆంటోనీ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులో నటుడు శ్రీకాంత్ అరెస్ట్ కావడం పైనా విజయ్ మాట్లాడారు. సినీ పరిశ్రమలో డ్రగ్స్ వాడకం కొత్తేమీ కాదన్నారు. ఎంతోకాలంగా చిత్ర పరిశ్రమలో ఈ సమస్య ఉందని ఆయన ఆరోపించారు. మత్తు పదార్థాలకు చాలామంది బానిసలవుతున్నారన్నారు. శ్రీకాంత్‌కు సంబంధించిన కేసు దర్యాప్తులో ఉందని, దీనిలో నిజానిజాలు త్వరలోనే బహిర్గతమవుతాయన్నారు. విజయ్ ఆంటోనీ నటించిన లేటెస్ట్ మూవీ 'మార్గన్' . లియో జాన్‌పాల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాతో విజయ్ మేనల్లుడు అజయ్ ధీషన్ ప్రతినాయకుడిగా పరిచయమవుతున్నారు. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో సముద్రఖని, దీప్షిక తదితరులు కీలక పాత్రలు పోషించారు. జూన్ 27న ఈ సినిమా విడుదల కానుంది.

# మంచు విష్ణు కార్యాలయంలో జీఎస్టీ అధికారుల సోదాలు



**హైదరాబాద్:** కన్నప్ప చిత్రయూనిట్‌కు భారీ షాక్ తగిలింది. సినిమా రిలీజ్‌కు రెండు రోజుల ముందు జీఎస్టీ అధికారులు సోదాలకు దిగారు. మంచు విష్ణు తో పాటు పలువురి ఇళ్లల్లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం కన్నప్ప. ప్రీతి ముకుందన్ కథానాయిక. ప్రభాస్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, మోహన్‌బాబు, శరత్ కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూన్ 27న విడుదల కానుంది. కన్నప్ప బడ్జెట్‌ను విష్ణు ఎన్నడూ బయటపెట్టలేదు. ఓ ఇంటర్వ్యూలో రూ.100 కోట్లా? రూ.200 కోట్లా? అని అడిగినప్పుడు కూడా చెప్పేందుకు నిరాకరించాడు. ఎంతో చెబితే ఐటీ వాళ్లు తన ఆఫీసుకు వస్తారని, ఎందుకీ గొడవ అని సమాధానం దాటవేశారు. చివరకు సినిమా రిలీజ్‌కు ముందే అధికారులు మంచు విష్ణు కార్యాలయంలో సోదాలకు దిగారు.

# హార్దిక్ పాండ్యతో డేటింగ్.. ఎట్టకేలకు స్పందించిన నటి



భారత క్రికెటర్ హార్దిక్ పాండ్య తో తాను డేటింగ్‌లో ఉన్నట్లు జరిగిన ప్రచారంపై నటి ఇషా గుప్తా స్పందించారు. కొంతకాలం తమ మధ్య మాటలు ఉన్నాయన్నారు.

టీమ్ఇండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య తో తాను డేటింగ్‌లో ఉన్నట్లు కొన్నేళ్ల క్రితం జరిగిన ప్రచారంపై నటి ఇషా గుప్తా ఎట్టకేలకు స్పందించారు. కొంతకాలం తమ మధ్య స్నేహం ఉందన్నారు. అయితే తాము డేటింగ్ దశలోకి అడుగుపెట్టకముందే అంతా ముగిసిపోయిందన్నారు.

"కొన్ని నెలల పాటు మేమిద్దరం మాట్లాడుకున్నాం. మా మధ్య స్నేహం ఏర్పడింది. మేమిద్దరం డేటింగ్‌లో ఉన్నామని నేను అనుకోవడం లేదు. మా మధ్య మాటలు మొదలైనప్పుడు.. డేటింగ్‌లోకి అడుగుపెట్టే అవకాశం ఉండొచ్చు, లేకపోనూవచ్చు అని ముందే ఫిక్స్ అయ్యాం. అయితే, రిలేషన్‌లోకి అడుగుపెట్టకుండానే మేమిద్దరం విడిపోయాం. రెండు, మూడుసార్లు మాత్రమే కలిశాం. కొన్ని నెలల పాటు మా మధ్య అనుబంధం కొనసాగింది. ఆ తర్వాత అది ముగిసిపోయింది" అని ఇషా గుప్తా తెలిపారు. 'కాఫీ విత్ కరణ్' షోలో మహిళలను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలతో హార్దిక్ తీవ్ర విమర్శలు ఎదుర్కోవడంపైనా ఆమె స్పందించారు. "ఆ విమర్శలు నన్ను ఏమాత్రం ఇబ్బంది పెట్టలేదు. ఎందుకంటే అప్పటికే మేమిద్దరం విడిపోయాం" అని ఆమె అన్నారు.

దర్శకుడు సాజిద్‌ఖాన్‌తో గొడవల గురించీ ఆమె మాట్లాడారు. "సాజిద్ రూపొందించిన 'హమ్‌షకల్స్'లో నటించా. ఆ సినిమా సమయంలో మా మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఒకసారి మేమిద్దరం గొడవపడ్డాం. ఆ తర్వాత సెట్‌లో పరిస్థితులు ఎంతో మారాయి. నన్ను ఎవరైనా తక్కువ చేసి అసభ్యంగా మాట్లాడితే ఊరుకోను. మర్యాద ఇచ్చిపుచ్చుకుంటేనే బాగుంటుంది. ఆయన నాతో అసభ్యంగా మాట్లాడారు. నేనూ అలాగే బదులిచ్చా. ఓ రోజు సెట్ నుంచి ఇంటికి వెళ్లిపోయా. సినిమా కూడా వదిలేద్దామనుకున్నా. అలాంటి సమయంలో చిత్ర నిర్మాత నాకు క్షమాపణలు చెప్పారు. ఆ తర్వాత సాజిద్ కూడా సారీ చెప్పాడు. దాంతో ఆ సినిమా కోసం వర్క్ చేశా. 'మీటూ' ఉద్యమం సమయంలో సాజిద్‌పై పలువురు నటీమణులు ఆరోపణలు చేశారు. అప్పుడు నా పేరు కూడా తెరపైకి వచ్చింది. ఆయన నాతోనూ అభ్యంతరకరంగా వ్యవహరించారని మాట్లాడుకున్నారు. నిజం చెప్పాలంటే, ఆయన నాతో ఎప్పుడూ ఆవిధంగా వ్యవహరించలేదు" అని ఆమె వెల్లడించారు. హిందీ చిత్రాలతో కెరీర్ ఆరంభించిన ఇషా గుప్తా 'వీడెవడు' అనే తెలుగు సినిమా కోసం వర్క్ చేశారు.




# మాగ్నస్ కార్ల్‌సెన్‌కు చెమటలు పట్టించిన 9 ఏళ్ల ఢిల్లీ బాలుడు



ప్రపంచ చెస్ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సెన్‌కు ఢిల్లీకి చెందిన తొమ్మిదేళ్ల ఆరిత్ కపిల్ చెమటలు పట్టించాడు. మంగళవారం అర్ధరాత్రి ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో జరిగిన 'ఎర్లీ టైటిల్డ్ ట్యూస్‌డే' చెస్ టోర్నమెంట్‌లో కార్ల్‌సెన్‌ను ఆరిత్ ఓడించినంత పనిచేశాడు.

తొమ్మిదేళ్ల అరిత్ ఎత్తుల ముందు ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన కార్ల్‌సెన్ తడబడ్డాడు. అయితే ఆఖరి రౌండ్‌లో సమయం దగ్గరపడుతుండంతో కపిల్ తనకు లభించిన అవకాశాన్ని ఉపయెగించుకోలేకపోయాడు. దీంతో గేమ్ డ్రాగా ముగిసింది.ఆరిత్ ఈ ఈవెంట్‌లో జార్జియా నుంచి పాల్గొన్నాడు. అతడు ప్రస్తుతం జార్జియా వేదికగా జరుగుతున్న అండర్10 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పోటీపడుతున్నాడు. ఇప్పటికే రెండు రౌండ్లలో విజయం సాధించిన అరిత్..బుధవారం తన మూడవ గేమ్ ఆడనున్నాడు. అంతకుముందు అండర్9 ప్రపంచ ఛాంపియన్‌షిప్ రన్నరప్‌గా ఆరిత్ నిలిచాడు.

మరోవైపు భారత్‌కు చెందిన వి. ప్రణవ్ 10 పాయింట్లతో ఈ 'ఎర్లీ టైటిల్డ్ ట్యూస్‌డే' టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. అమెరికన్ గ్రాండ్‌మాస్టర్ హాన్స్ మోక్ నీమాన్ , కార్ల్‌సెన్ ఇద్దరూ 9.5 పాయింట్లతో ముగించారు. కానీ టైబ్రేక్‌లో నీమాన్ రెండవ స్థానాన్ని దక్కించుకున్నాడు.



# ఆండీ ముర్రే అరుదైన ఘనత

**లండన్:** వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ ఈవెంట్ మరో రెండేళ్లలో150వ వార్షికోత్సవం జరుపుకోనుంది. ఈ నేపథ్యంలో బ్రిటన్ మేటి టెన్నిస్ ఆటగాడు ఆండీ ముర్రే విగ్రహాన్ని ఆవిష్కరించాలని ఆల్ ఇంగ్లండ్ క్లబ్ భావించింది. దీని కోసం ముర్రే సంబంధిత కళాకారులతో కలిసి పనిచేయనున్నట్లు తెలిసింది. ముర్రే చుట్టుకొలతలు, ఒద్దిక, పొడవుల్ని వారితో పంచుకోనున్నాడు. నిజానికి 'బిగ్-త్రీ' ఫెడరర్-నాదల్-జొకోవిచ్‌లతో ముర్రే సమకాలికుడైనప్పటికీ ఆ ముగ్గురితో పోల్చదగిన దిగ్గజమైతే కాదు. అయితే ముర్రే 2013లో వింబుల్డన్ టైటిల్‌తో 77 ఏళ్ల బ్రిటన్ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించడం ద్వారా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. 1936లో ఫ్రెడ్ పెర్రీ గెలిచిన తర్వాత మరే బ్రిటన్ ప్లేయర్ వింబుల్డన్‌లో గెలుపొందలేకపోయాడు. ఏడున్నర దశాబ్దాల తర్వాత ఎట్టకేలకు ముర్రే వింబుల్డన్ టైటిల్‌తో బ్రిటన్ ముచ్చట తీర్చాడు. 2027లో జరిగే 150 ఏళ్ల వింబుల్డన్ పండగలో ముర్రేతో పాటు పెర్రీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరిస్తారు. ముర్రే తన కెరీర్‌లో మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లను గెలిచాడు. 2012లో యూఎస్ ఓపెన్ గెలిచిన అతను 2013, 2016లలో వింబుల్డన్ విజేతగా నిలిచాడు. ఇక ఈ సీజన్ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఈ నెల 30 నుంచి జరుగుతుంది.

మలోర్కా (స్పెయిన్): వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీకి సన్నాహాల్లో భాగంగా మలోర్కా ఓపెన్ ఏటీపీ-250 టోర్నీలో బరిలోకి దిగిన భారత స్టార్ యూకీ బాంబ్రీ శుభారంభం చేశాడు. రాబర్ట్ గాలోవే (అమెరికా)తో జత కలిసి ఈ టోర్నీలో పోటీ పడుతున్న యూకీ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో యూకీ-గాలోవే ద్వయం 6-3, 6-3తో గ్రెగోరి జాక్-అలెగ్జాండర్ ముల్లర్ (ఫ్రాన్స్) జోడీపై విజయం సాధించింది. 75 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో యూకీ-గాలోవే ఆరు ఏస్‌లు సంధించి, రెండు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తమ సర్వీస్‌ను ఒక్కసారి కూడా చేజార్చుకోని యూకీ-గాలోవే ప్రత్యర్థి సర్వీస్‌ను మూడుసార్లు బ్రేక్ చేశారు.



# విజేత లలిత్

**ముంబై:** ఆరియన్‌ప్రొ ముంబై ఓపెన్ అంతర్జాతీయ గ్రాండ్‌మాస్టర్ చెస్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ ముసునూరి రోహిత్ (ఎంఆర్) లలిత్ బాబు చాంపియన్‌గా అవతరించాడు. మంగళవారం ముగిసిన ఈ టోర్నీలో విజయవాడకు చెందిన 32 ఏళ్ల లలిత్ బాబు ఎనిమిది పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. లలిత్‌తోపాటు అర్మేనియాకు చెందిన మామికోన్ ఘరిబియాన్ కూడా 8 పాయింట్లు సంపాదించాడు. మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా విజేతను నిర్ణయించగా... లలిత్ బాబుకు టైటిల్ ఖరారైంది. 150 మంది ప్లేయర్ల మధ్య స్విస్ ఫార్మాట్‌లో తొమ్మిది రౌండ్లపాటు జరిగిన ఈ టోర్నీలో లలిత్ బాబు ఏడు గేముల్లో గెలిచి, మరో రెండు గేమ్‌లను 'డ్రా' చేసుకొని అజేయంగా నిలిచాడు. చివరిదైన తొమ్మిదో రౌండ్‌లో నల్ల పావులతో ఆడిన లలిత్ 72 ఎత్తుల్లో జార్జియా గ్రాండ్‌మాస్టర్ లెవాన్ పాంట్సులయపై గెలుపొందాడు.

2012లో భారత 26వ గ్రాండ్‌మాస్టర్ (జీఎం)గా అవతరించిన లలిత్ బాబు 2014 చెస్ ఒలింపియాడ్‌లో కాంస్య పతకం గెలిచిన భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. కామన్వెల్త్ చాంపియన్‌గా నిలిచిన లలిత్ ఆసియా చాంపియన్‌షిప్‌లో రజతం కూడా సాధించాడు. ఓవరాల్‌గా లలిత్ తన కెరీర్‌లో ఇప్పటి వరకు 20 స్వర్ణాలు, 15 రజతాలు, 14 కాంస్య పతకాలు సాధించాడు.

# చెత్త రికార్డ్ సొంతం చేసుకున్న శుభ్‌మన్ గిల్!




లీడ్స్‌లో టీమ్‌ఇండియాకు ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి మ్యాచ్ ద్వారా శుభ్‌మన్ గిల్ తన కెప్టెన్సీ ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఈ మ్యాచ్‌లో బ్యాటర్‌గా రాణించినప్పటికీ.. కెప్టెన్‌గా తన టీమ్‌ను మాత్రం గెలుపు బాట పట్టించలేకపోయాడు.లీడ్స్‌లో టీమ్‌ఇండియాకు ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి మ్యాచ్ ద్వారా శుభ్‌మన్ గిల్ తన కెప్టెన్సీ ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఈ మ్యాచ్‌లో బ్యాటర్‌గా రాణించినప్పటికీ.. కెప్టెన్‌గా తన టీమ్‌ను మాత్రం గెలుపు బాట పట్టించలేకపోయాడు. బుమ్రా మినహా మిగతా బౌలర్లు తేలిపోవడం, ఆఖరి ఇన్నింగ్స్‌లో బెన్ డకెట్ అద్భుత సెంచరీ (149) సాధించడంతో.. టీమ్‌ఇండియా, ఇంగ్లాండ్ చేతిలో అయిదు వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. ఇలా గిల్ కెప్టెన్‌గా వ్యవహరించిన తొలి మ్యాచ్‌లోనే సెంచరీ చేసినా, భారత జట్టు మాత్రం ఓటమి చవిచూడాల్సి వచ్చింది.

దీంతో శుభ్‌మన్ గిల్ ఈ విషయంలో.. దిలీప్ వెంగ్‌సర్కార్ , విరాట్ కోహ్లీ సరసన నిలిచాడు. 1987లో అరుణ్‌జైట్లీ స్టేడియంలో వెస్టిండీస్‌తో టీమ్‌ఇండియా ఆడిన మ్యాచ్‌కు వెంగ్‌సర్కార్ సారథిగా వ్యవహరించాడు. కెప్టెన్‌గా అతడికి అదే మొదటి మ్యాచ్. ఆ మ్యాచ్‌లో అతడు రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీ (102) సాధించాడు. కానీ ఆ పోరులో టీమ్‌ఇండియా అయిదు వికెట్ల తేడాతో ఓటమి పాలైంది.

ఇటీవల టెస్ట్ క్రికెట్‌కు తన రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ.. 2014 డిసెంబర్‌లో అడిలైడ్ ఓవెల్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియాకు మొదటిసారిగా కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహించాడు. ఆ మ్యాచ్‌లో అతడు రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ సెంచరీలు బాదాడు. కానీ టీమ్‌ఇండియా ఆసీస్ చేతిలో 48 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. తాజాగా ఈ జాబితాలో టీమ్‌ఇండియా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా చేరి, ఓ చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.

# గౌతమ్ గంభీర్‌పై విమర్శల వర్షం

**టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ గతేడాది టీ20 వరల్డ్‌కప్ తర్వాత (2024, జూన్) బాధ్యతలు చేపట్టాడు. రాహుల్ ద్రవిడ్ నుంచి గంభీర్ బాధ్యతలు స్వీకరించాడు. ద్రవిడ్ ఆధ్వర్యంలో భారత్ టీ20 వరల్డ్ ఛాంపియన్‌గా అవతరించింది. ద్రవిడ్ వారసుడిగా అప్పటికే కేకేఆర్‌కు ఐపీఎల్ టైటిల్ (మెంటార్) అందించిన గంభీర్ రావడంతో టీమిండియాపై అంచనాలు భారీగా పెరిగాయి. మూడు ఫార్మాట్లలో భారత్‌కు తిరుగుండదని అందరూ భావించారు.**



అయితే అంచనాలు తారుమారయ్యాయి. గంభీర్ ఆధ్వర్యంలో టీమిండియా టెస్ట్‌ల్లో దారుణంగా విఫలమవుతూ వస్తుంది. టీమిండియా హెడ్ కోచ్‌గా గంభీర్ రెండు వరుస విజయాలతో తన ప్రయాణాన్ని మొదలుపెట్టాడు. తొలి రెండు విజయాలు బంగ్లాదేశ్‌పై సాధించినవి కావడంతో వాటికి అంత ప్రాముఖ్యత దక్కలేదు.

అయితే గంభీర్‌కు అసలు పరీక్ష మూడో టెస్ట్ నుంచి మొదలైంది. భారత్ స్వదేశంలో ఇంగ్లండ్ చేతిలో వరుసగా మూడు టెస్ట్‌ల్లో ఓడింది. ఇక్కడి నుంచే గంభీర్‌పై విమర్శలు ప్రారంభమయ్యాయి. అయితే ఆ తర్వాతి మ్యాచ్‌లో భారత్ ఆస్ట్రేలియాను ఓడించడంతో గంభీర్ విజయ ప్రస్థానం మొదలైందని అంతా అనుకున్నారు.

అయితే గంభీర్ విజయ పరంపర కేవలం ఆ ఒక్క మ్యాచ్‌కే పరిమితమైంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన రెండో టెస్ట్‌లో భారత్ ఆస్ట్రేలియా చేతిలో పరాజయంపాలైంది. ఐదు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో మూడో టెస్ట్ డ్రా కాగా.. నాలుగు, ఐదు మ్యాచ్‌ల్లో టీమిండియా వరుసగా పరాజయాలు చవిచూసింది.తాజాగా ఇంగ్లండ్ చేతిలో ఓటమితో భారత్ గంభీర్ ఆధ్వర్యంలో హ్యాట్రిక్ పరాజయాలను మూటగట్టుకుంది. గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా ఉండగా.. భారత్ 11 టెస్ట్ మ్యాచ్‌ల్లో కేవలం మూడే విజయాలు సాధించింది. ఒకటి డ్రా చేసుకొని, ఏకంగా ఏడింట పరాజయాలు ఎదుర్కొంది.

వరుస వైఫల్యాల నేపథ్యంలో గంభీర్‌పై విమర్శలు ధాటి బాగా పెరిగింది. ద్రవిడ్ హయాంలో వరుస విజయాలతో దూసుకుపోయిన టీమిండియా.. గంభీర్ వచ్చాక అదఃపాతాళానికి పడిపోయిందని భారత క్రికెట్ అభిమానులే అంటున్నారు. గంభీర్ వచ్చాక టీమిండియాలో రాజకీయాలు ఎక్కువయ్యాయని, అందుకే ఈ పరాజయాలు పరంపర అని మరికొందరు అభిప్రాయ పడుతున్నారు.

గంభీర్ తన తీరును మార్చుకోకపోతే టీమిండియా ఇంగ్లండ్‌లో వైట్‌వాష్ తప్పదని జోస్యం చెబుతున్నారు. గంభీర్ రాజకీయాలు మాని జట్టును గెలుపు బాట పట్టించడంపై దృష్టి సారించాలని సూచిస్తున్నారు. గంభీర్ ఇదే ధోరణిని కొనసాగిస్తే.. భారత్‌కు టెస్ట్ క్రికెట్ చరిత్రలో అతి పెద్ద పరాజయాలు పరంపర తప్పదని హెచ్చరిస్తున్నారు.

196768లో భారత్ వరుసగా ఏడు మ్యాచ్‌ల్లో పరాజయాలు ఎదుర్కొంది. ఇప్పటికే హ్యాట్రిక్ పరాజయాలు ఎదుర్కొన్న భారత్.. ఇంగ్లండ్ చేతిలో వైట్ వాష్ అయితే ఆ రికార్డును సమం చేస్తుంది. ప్రస్తుతం టీమిండియా గంభీర్ ఆధ్వర్యంలో గత 9 మ్యాచ్‌ల్లో ఒకే విజయం సాధించి, మరో అపవాదును మూటగట్టుకుంది.

# తొలి టెస్ట్‌లో హిట్.. రెండో టెస్ట్‌లో ఫట్

కొలొంబో వేదికగా శ్రీలంక, బంగ్లాదేశ్ మధ్య ఇవాళ (జూన్ 25) రెండో టెస్ట్ ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్.. తొలి రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో ఓపెనర్ షద్మాన్ ఇస్లాం (46), మొమినుల్ హక్ (21), ముష్ఫికర్ రహీం (35), లిటన్ దాస్ (34), మెహిది హసన్ మిరాజ్ (31), నయీమ్ హసన్ (25) రెండంకెల స్కోర్లు చేయగా.. అనాముల్ హక్ 0, కెప్టెన్ నజ్ముల్ హసన్ షాంటో 8 పరుగులకు ఔటయ్యారు.

ఆట ముగిసే సమయానికి తైజుల్ ఇస్లాం (9), ఎబాదత్ హోసేన్ (5) క్రీజ్‌లో ఉన్నారు. బంగ్లా ఇన్నింగ్స్‌ను అశిత ఫెర్నాండో (142432), విశ్వ ఫెర్నాండో (163352), సోనల్ దినుష (93222), ధనంజయ డిసిల్వ (50151), తిరందు రత్నాయకే (161631) దెబ్బకొట్టారు.కాగా, రెండు టెస్ట్‌లు, మూడు వన్డేలు, మూడు టీ20ల సిరీస్‌ల కోసం బంగ్లాదేశ్ జట్టు శ్రీలంకలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా గాలే వేదికగా జరిగిన తొలి టెస్ట్ డ్రాగా ముగిసింది. ఆ మ్యాచ్‌లో ఇరు జట్లు ఆటగాళ్లు అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. ఇరు జట్ల తరఫున నాలుగు సెంచరీలు నమోదయ్యాయి. బంగ్లా కెప్టెన్ నజ్ముల్ హసన్ షాంటో రెండు ఇన్నింగ్స్‌ల్లో (148, 125 నాటౌట్) సెంచరీలు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌ల్లో బంగ్లా బ్యాటర్ ముష్ఫికర్ రహీం (163), శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిస్సంక (187) సెంచరీలు చేశారు.

**తొలి టెస్ట్‌లో హిట్.. రెండో టెస్ట్‌లో ఫట్**

తొలి టెస్ట్‌లో బంగ్లాదేశ్ కెప్టెన్ నజ్ముల్ హసన్ షాంటో రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలు చేసి అదరగొట్టాడు. అయితే ఇవాళ ప్రారంభమైన రెండో టెస్ట్‌లో మాత్రం 8 పరుగులకే ఔటయ్యాడు. తొలి టెస్ట్‌లో తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ, రెండో ఇన్నింగ్స్‌లో 49 పరుగులు చేసిన ముష్ఫికర్.. రెండో టెస్ట్‌లో ఓ మోస్తరు స్కోర్ (35) చేసి ఔటయ్యాడు. తొలి టెస్ట్‌లో ట్విన్ సెంచరీలు చేసి హిట్ అయిన నజ్ముల్ హసన్.. రెండో టెస్ట్‌లో సింగిల్ డిజిట్ స్కోర్‌కే ఔటై ఫట్ అనిపించాడు.

